నర్సరీలకు పాలథీన్ బ్యాగులు

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ హన్మకొండ జిల్లాలోని గ్రామపంచాయతీ నర్సరీలకు పాలథీన్ బ్యాగులను పంపిణీ చేయడానికి అధీకృత డీలర్లను ఒక ప్రకటనలో ఆహ్వానించారు. 8.26 లక్షల పాలథీన్ బ్యాగులు సరఫరా చేయాలని కోరారు. ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు సాయంత్రం 5గంటల వరకు టెండర్ దాఖలు చేయాలన్నారు. సీల్డ్ కొటేషన్స్ స్వీకరణకు ఈ నెల 15వ తేదీ తుది గడువుగా నిర్ణయించారు.

జీవంజీ దీప్తికి తహసీల్దార్ సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కల్లెడకు చెందిన జీవంజీ దీప్తి ఇటీవల పారా ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన విజేతను గురువారం స్థానిక తహశీల్దార్ టి. వెంకట స్వామి ఆమె స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దీప్తితో పాటు ఆమె తల్లిదండ్రులు ధనలక్ష్మి, యాదగిరిలను శాలువాతో సన్మానించారు.

బాధితుడికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండలంలోని పెద్ద తండాకు చెందిన భూక్య నరసింహ హనుమకొండలోని లాస్య హాస్పి టల్‌లో చికిత్స పొందు తున్న క్రమంలో గురు వారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి అతనికి మనో ధైర్యం కల్పించారు. అనంతరం లాస్య హాస్పిటల్ అధినేత డాక్టర్ సురేష్‌తో మాట్లాడి నరసింహ పరిస్థితిని మాట్లాడి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.కార్యక్రమంలో పెద్దతండా బూత్ కన్వీనర్ మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రాయపర్తి



మండల కేంద్రం కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారె బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం యువశక్తి యువజన సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 17,816 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, సంఘం అధ్యక్షుడు గారె వెంకట్ మహరాజ్, ప్రధాన కార్యదర్శి గారె మధు, గౌరవ అధ్యక్షుడు మాచర్ల పరమేశ్వర్, గారె బాబు, పెద్దలు గారె సంపత్, కంజర్ల శ్రీను, యాకయ్య, యాకుబ్, మహేందర్, బడితపురం రాజు, సభ్యులు రామకృష్ణ, నరేష్, దయాకర్, సాగర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రతన్‌టాటాకు 'బొమ్మిని' నివాళి

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశ పారిశ్రామిక ప్రగతికి బాటలు వేసిన రతన్ టాటా మరణంతో భారత్ ఓ గొప్ప దిగ్గజాన్ని కోల్పోయిందని, దాతత్వం సేవ కార్యక్రమాలలో ఆయన భాగస్వామ్యం నిరూ పమానం అని తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అన్నారు. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణం పట్ల రవీందర్‌రెడ్డి గురువారం నివాళులు అర్పిస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికవేత్తగా భారత దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక ప్రగతిని కొత్త పుంతలు తొక్కించారన్నారు. రతన్ టాటా తన ఆదాయంలో 65శాతం లాభాలను సమాజ సేవకే కేటాయిస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ మానవత్వానికి మరో రూపంగా నిలిచారన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ పటంలో నిలపడానికి ఆయన చేసిన కృషిని గుర్తించి భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ బిరుదుతో సత్కరించిందన్నారు.

ఎంబీబీఎస్ ర్యాంకర్‌కు ఆర్థిక చేయూత

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని మచ్చా పురం గ్రామానికి చెందిన నమిండ్ల రవి-సునీత దంప తుల కూతురు సుష్మ స్వరాజ్ రెండు రోజుల క్రితం విడుదల అయిన నీట్ ఫలి తాలలో 7016 ర్యాంక్‌తో నారాయణపేట్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సంపాదించింది. ఈ విషయం తెలుసుకున్న ఆదర్శ గ్రామ మరియాపురం మాజీ సర్పంచ్, సమాజ సేవకుడు అల్లం బాలిరెడ్డి తన నివాసంకు ఆమెను పిలుచుకొని శాలువాతో సన్మానించారు. ప్రతి సంవత్సరం రూ.25వేల చొప్పున ఎంబీబీఎస్ పూర్తయ్యేంత వరకు తనవంతుగా ఆర్థికసాయం అందజేస్తానని సుష్మ తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ సీఐగా మహేందర్

నవతెలంగాణ-గీసుగొండ



గీసుకొండ సీఐగా ఎ మహేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు గీసుకొండ సీఐగా బాధ్యతలు నిర్వహించిన జి బాబులాల్ వరంగల్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో సిసిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఏ మహేందర్ గీసుకొండ పోలీస్ ఠాణా నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, గంజాయిపై ఉక్కు పాదం మోపుతానని అని అన్నారు.

ఆదర్శంగా నిలిచిన వయోవృద్ధులు

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రంలోని వయో వృద్ధులు ఆదర్శంగా నిలిచారు. చెన్నా రావుపేట గ్రామంలో గురు వారం ఉదయం వయో వృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్య క్షులు ఈగ సత్య నారా యణ ఆధ్వ ర్యంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వ హించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల నుంచి శివాలయం వరకు, బొడ్రాయి సెంటర్ నుండి గ్రామపంచాయతీ వరకు రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘ సభ్యులు ముత్యం సాంబయ్య, సిద్ధ కుమారస్వామి, కంది నారాయణరెడ్డి, గట్ల కష్ణయ్య వరంగంటి మల్లయ్య, తాళ్లపెల్లి కొమ్మాలు, పత్తి సంజీవరెడ్డి, వరంగంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల ఘర్షణ

నల్లబెల్లిలో చెదరగొట్టిన పోలీసులు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను తీసేసారని ఘర్షణ చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మండల నాయకులతో కలిపి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని కార్యాలయం ముందు కట్టగా ఆ ఫ్లెక్సీ ని కాంగ్రెస్ పార్టీ నాయకులే ఊడదీశారనీ కాంగ్రెస్ నాయకులను తిట్టగా కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ కార్యాలయం వైపు వచ్చి తిడుతుండగా రెండు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఘర్షణ వాతరణం ఏర్పడడంతో స్థానిక ఎస్సై చొరవ తీసుకొని ఇరువర్గాలకు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా ఎవరూ వినకపోవడంతో సీఐలకు విషయం తెలుపగా రూరల్ సిఐ, అర్బన్ సిఐ ఇతర ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది చేరుకొని ఘర్షణ వాతావరణం చెదరగొట్టారు.

ప్రకృతిని ఆరాధించడం గొప్ప వరం

వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రకతిలోని తీరక పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరూ చల్లగా ఉండాలని కోరుతూ ప్రకృతిని ఆరాధించడం గొప్పవరమని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణ అన్నారు. గురువారం బతుకమ్మ చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా కౌన్సిలర్ తోటకు రాజమణి గహంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణతో కలిసి సాంప్రదాయ ప్రకారం ఆకర్షణయంగా భారీ బతకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అరుణ మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆడబిడ్డలు చిన్నలు పెద్దలు అందరు కలిసి ప్రకతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. ప్రతి మహిళ సాంప్రదాయంగా సంతోషంగా జరుపుకునే పండుగనే బతుకమ్మ పండుగ అన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రకతిని ఆరాధించడం గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ, స్వప్న, స్రవంతి, రమ్య మేఘన పాల్గొన్నారు.

'కొండా' లక్ష్యంగా పావులు కదుపుతున్న బీఆర్ఎస్

సురేఖకు కోర్టు నోటీసులు

'కొండా'కు కాంగ్రెస్ మద్దతు..?

కేటీఆర్ లక్ష్యంగానే మంత్రి ఫైర్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేకను లక్ష్యంగా చేసుకొని బీఆర్ఎస్ పావులు కదుపుతుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని మంత్రి కొండా సురేఖ సినీ నటుడు నాగార్జున కుటుంబంపై చేసిన ఆరోపణల నేపథ్యంలో ఒకవైపు సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించి 'కొండా'పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటీషన్ వేసిన విషయం విదితమే. ఇదే క్రమంలో తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ సైతం తన పరువుకు నష్టం కలిగించేలా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించినందునా మంత్రిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. సినీనటుడు నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో భాగంగా నాంపల్లి కోర్టు మంత్రి సురేఖకు నోటీసులు జారీ చేసింది. దీంతో రెండువైపులా మంత్రి కొండా సురేఖను లక్ష్యంగా చేసుకొని పిటీషన్లు దాఖలు కావడం వారిద్దరూ మంత్రిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరడం గమనార్హం. ఇదిలావుంటే మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న నేపథ్యంలో నాంపల్లి కోర్టును సినీనటుడు నాగార్జున, ఆయన కుటుంబసభ్యులు ఆశ్రయించడం తెలిసిందే. ఏదేమైనా ఒకవైపు సినీనటుడు నాగార్జున, మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మంత్రిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటీషన్‌లు దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది.



మంత్రి 'కొండా'కు కాంగ్రెస్ మద్దతు..?

మంత్రి కొండా సురేఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీలో మద్దతున్నట్లు చర్చ జరుగుతుంది. ఈ వ్యవహారంలో సినీనటుడు నాగార్జున కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించిన నేపథ్యంలో పార్టీలో కొంత గందరగోళం ఏర్పడగా, మంత్రి సురేఖ తన వ్యాఖ్యలను మరుసటి దినమే వెనక్కి తీసుకున్నారు. ఈ క్రమంలో మంత్రి సురేఖపై సినీ ప్రముఖులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వ్యాఖ్యలు కొనసాగించడం పట్ల కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. తెర వెనుక బిఆర్ఎస్ నేతలే పలువురు సినీ ప్రముఖులతో స్పందించేలా చేశారనేది చర్చనీయాంశంగా మారింది. ఏదేమైనా మంత్రి సురేఖ వ్యాఖ్యలు రాజకీయ వివాదంగా మారాయి.

'కొండా'కు ప్రభుత్వంలోనూ మద్దతు..

మంత్రి కొండా సురేఖ తాజాగా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తనపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ చర్యలు తీసు కోవాలని దాఖలైన పిటీషన్ల నేప థ్యంలో న్యాయం పోరాటం చేయాలని నిర్ణయించు కున్నారు.ఈ క్రమంలో న్యాయ వాదులతో మంత్రి సంప్ర దింపులు జరుపు తున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే సినీ నటుడు నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నా మంత్రిపై నాగార్జున క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టునాశ్రయించిన నేపథ్యంలో ఇటు సినీ నటుడు నాగార్జున, మరోవైపు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పిటీషన్లను న్యాయపరంగా ఎదుర్కొనడానికి మంత్రి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏదేమైనా ప్రభుత్వంలోనూ మంత్రికి మద్దతు లభిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలుత మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో ప్రభుత్వం, పార్టీలో అసహనం వ్యక్తమైనట్లు ప్రచారం జరిగినా, మంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న నేపథ్యంలో మంత్రికి మద్దతు లభించినట్లు తెలుస్తుంది. ఏదేమైనా ఈ వ్యవహారం నాంపల్లి కోర్టులో విచారణ జరుగుతుండడంతో సర్వత్రా ఈ వ్యవహారం ఆసక్తికరంగా మారింది. ఒకవైపు రాజకీయ రంగం, మరోవైపు సినీ రంగం ఈ కేసు విషయంలో ఆసక్తిని ప్రదర్శిస్తుండడం గమనార్హం.

కేటీఆర్ లక్ష్యంగానే 'కొండా' ఫైర్..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేశాక, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ అడుగడుగునా అడ్డుతగులుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను రాజకీయంగానే ఎదుర్కొనడానికే మంత్రి కొండా సురేఖను వినియోగించుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుంది. ఇదే క్రమంలో 'కొండా'ను ఎంపీ రఘునందన్‌రెడ్డి చేనేత వస్త్రాలతో సన్మానించిన క్రమంలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలతో మంత్రి సురేఖ తీవ్రంగా స్పందించారు. ఈ క్రమంలోనే మంత్రి చేసిన వ్యాఖ్యలు సినీ నటుడు నాగార్జున కుటుంసభ్యుల పేరును ప్రస్తావించే పరిస్థితి తలెత్తింది. దీంతో రాజకీయ దుమారం చెలరేగింది. ఎట్టకేలకు ఈ వ్యవహారం నాంపల్లి కోర్టుకు చేరింది.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

చెరువు గట్టు పైకి చేరిన మహిళాలోకం

ఆట, పాటలతో సాగిన ఉత్సవాలు

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ పరిధిలో మహిళలు తమ ఇళ్లలో గురువారం తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి పసుపు ముద్దతో గౌరమ్మను చేసి మహిళలు పిల్లాపాపలతో చెరువుల గట్టుపై సద్దుల బతు కమ్మలను ఉంచి బతుకమ్మ పాటలతో నత్యాలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. గ్రేటర్ పరిధిలో చిన్న వడ్డేపల్లి, కట్టమల్లన్న , ఉర్సు గుట్ట రంగ లీలా మైదానం, తోట మైదానం, శివనగర్ గ్రౌండ్, రంగసాయిపేట, ఖిలా వరంగల్, బేస్తం చెరువు, మాము నూరు పెద్ద చెరువు, బంధం చెరువు, భద్రకాళి దేవాలయం, వేయిస్తంభాల గుడి దేవాలయం, మెట్టుగుట్ట, పద్మాక్షి టెంపుల్, మడికొండ చెరువు గట్టు పైకి మహిళలు బతుకమ్మను తీసుకొని వచ్చి బతుకమ్మ పాటలు పాడి నత్యాలు చేసిన అనంతరం బతుకమ్మలను పోయిరా బతు కమ్మ పోయి రావమ్మా అంటూ మళ్లీ వచ్చే ఏడాది వరకు సుఖసంతోషాలతో ఉండాలని బతు కమ్మను వేడుకుంటూ చెరువులో నిమజ్జనం చేశారు.

బతుకమ్మ సంబరాల్లో మేయర్ గుండు సుధారాణి

వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చడంతో పాటు ప్రత్యేకంగా పువ్వులతో జీపి అనే ఇంగ్లీష్ అక్షరాలను తీర్చిదిద్దడం వల్ల బతుకమ్మ వీక్షకులను ఎంతగానో ఆకర్షించాయి. మేయర్ గుండు సుధారాణి తన స్వహస్తాలతో పేర్చిన బతుకమ్మను తీసుకొని చెరువు గట్టుపై తెచ్చి అందరితో బతుకమ్మ ఆటపాటలు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు వాయి నాలు ఇచ్చి బతు కమ్మను చెరు వులో నిమ జ్జనం చేశారు.





తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ నిలుస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. తెలంగాణలో ఆడపడుచుల పండుగ బంతుకమ్మ సందర్భంగా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. చంద్రుగొండ గ్రామానికి చెందిన బక్కి ఎల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్ కవిత, రాజేందర్, నరేష్



విగ్రహాన్ని ఏర్పాటు చేయగా తెలంగాణ సంస్కతికి ప్రతీకైన బతుకమ్మ పండుగ రోజు విగ్రహాన్ని ఆవిష్క రించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్లు రావుల హరీష్‌రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, రామాలయ చైర్మన్ సుధాకం రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికష్ణ, కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, మామిళ్ల మల్లారెడ్డి, గోక అనిల్, తంశెట్టి సాంబయ్య, వడ్డే సురేష్, బక్కి కుమార స్వామి, పున్నం శ్రవణ్ రెడ్డి ,పోకల ముని, మామిళ్ల చిన్నమల్లారెడ్డి, దాసరి సంపత్, అనుముల సోమిరెడ్డి, కన్నె వెంకన్న, సాంబయ్య పాల్గొన్నారు.

బిందు సేద్యంతో అధిక దిగుబడులు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్/గీసుగొండ

తక్కువ నీటితో అధిక దిగుబడులు తీసేందుకు బిందు సేద్యం ఎంతగానో ఉపకరిస్తోందని,ఈ పద్ధతి వల్ల నీటిని ఆదా చేయడంతో పాటు అధిక ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తెలిపారు. గురువారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామంలో ఖిలా వరంగల్ మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు అమలు



చేస్తున్న బిందు సేద్యం విధానాన్ని పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిందు సేద్యం పథకం కింద దరఖాస్తు చేసుకున్న రైతులకు పరికరాలు మంజూరు చేయాలని ఆదేశించారు. బిందు సేద్యంపై అవగాహన కల్పించడంతో పాటు దీన్ని సమయా నుకూలంగా ఎలాంటి జాప్యం జరగకుండా అమలు పరచుటకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ, సంబంధిత సేద్య కంపెనీలకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సంగీ తలక్ష్మి, ఉద్యాన అధికారి తిరుపతి, మైక్రో ఇరిగే షన్ ఇంజనీర్ రామ్ చరణ్ తేజ, రైతులు తదితరు లు పాల్గొన్నారు.

ఎంజీఎంలో బ్రాంకో స్కోపి చికిత్స విజయవంతం

చికిత్స చేసి బాలుడి ప్రాణాలను కాపాడిన ఎంజీఎం వైద్యులు

డాక్టర్ల టీంను అభినందించిన సూపరిండెంట్

హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు ప్రజలు

నవతెలంగాణ వరంగల్

ప్రమాదవశత్తున ఊపిరితిత్తులలో చేరిన పల్లి గింజలను బ్రాంకో స్కోపి చికిత్స ద్వారా తొలగించి చిన్నారి ప్రాణాలను ఎంజీఎం వైద్యులు కాపాడారని ఎంజీఎం సూపరిండెంట్ డాక్టర్ మురళి తెలిపారు.



ఈ సందర్భంగా ఎంజీఎం సూపరిండెంట్ గురువారం సెల్‌ఫోన్‌లో 'నవతెలంగాణ'తో మాటా డుతూ సంక్లిష్టమైన ఈ చికిత్సను ఈఎన్ టీ, డాక్టర్లతో పాటు మత్తు వైద్యులు టీం సమర్థవంతంగా పూర్తి చేశారని తెలిపారు. ములుగు జిల్లా మల్లంపల్లికి చెందిన అబ్దుల్ సమద్ (2) ఏండ్ల బాలుడు వారం రోజుల నుంచి దగ్గుతో బాధ పడడంతో చికిత్స కోసం ఈ నెల 9న ఎంజీఎంలో చేరారు. బాలుని కుడి ఊపిరితిత్తిలో సిటీ స్కాన్ చేసి చూడగా వేరుశనగ పప్పు ఉన్నట్లు గమనించి, బ్రాంకో స్కోపి చికిత్స ద్వారా వేరుశనగ పప్పును ఎంజీఎం వైద్యులు తొలగించారని అన్నారు. ఎంజీఎం డాక్టర్ వెంకట రత్నం ఆధ్వర్యంలో డాక్టర్ జాషువా, డాక్టర్ రామ్‌లాల్ టీమ్స్ ఆపరేషన్‌ను విజయవంతం చేశారని తెలిపారు. ఎంజీఎం సూపరిండెంట్ డాక్టర్ మురళి చికిత్స చేసిన డాక్టర్లను అభినందించారు. ఆపరేషన్ చేసి బాలుడిని కాపాడిన ఎంజీఎం డాక్టర్లకు, ఎంజీఎం సూపరిండెంట్‌కు కుటుంబ సభ్యులు ప్రజలు అభినందనలు తెలిపారు.

శ్రీ దుర్గాదేవి అవతారంలో దుర్గామాత

నవతెలంగాణ-ములుగు



శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవములు ఎనిమిదో రోజు గురువారం శ్రీదుర్గా దేవి అవతారంలో ఉదయం వ్రాజా కార్యక్రమం నిర్వహించి మధ్యాహ్నం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర రెస్టారెంట్, ఆ ఆధ్యాశ్రీ సూపర్ మార్కెట్ వారి సౌజన్యంతో అన్నా ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారు కుమారి పూజతో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులు పూజ కార్యక్రమాలు నివహించారు. ఈ కార్యక్రమం కమిటీ గౌరవ అధ్యక్షులు బండారి మోహన్ కుమార్, అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి,కమిటీ సభ్యులు కొత్త సురేందర్, చిన్న కొండారెడ్డి, దేవిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్మడి రాకేష్‌యాదవ్, పైడిమల్ల రాజ్‌కుమర్, సానికొమ్ము శ్రీనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం... చెన్నారావుపేట గ్రామానికి చెందిన మండల మల్లయ్య (66) ఈనెల 8వ తేదీన మంగళవారం మొక్కజొన్నలను ఆరబోసుకొని చెన్నారావుపేట వైపు సైకిల్ పై వస్తున్నాడు. జల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రబ్బాని చెన్నారావుపేట గ్రామం వైపు వస్తూ తన ద్విచక్ర వాహనంతో వెనకాల నుండి వచ్చి సైకిల్‌ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎంకు తరలించగా అక్కడి నుండి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఐలమ్మ, కుమారులు రమేష్, సురేష్, కూతురు రాధికలు ఉన్నారు. మల్లయ్య పండుగ వేళ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

గుండెపోటుతో కాసం ఫ్యాషన్ సేల్స్ వర్కర్ మృతి

నవతెలంగాణ-నర్సంపేట



పట్టణంలోని కాసం ఫ్యాషన్ షోరూమ్‌లో సేల్ వర్కర్‌గా పని చేస్తున్న వడ్డెపెల్లి శివకుమార్(53) అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబం సభ్యుల కథనం ప్రకారం.. ఈ నెల 9న పట్టణంలోని వరంగల్ రోడ్డులో నూతన ప్రారంభించిన కాసం ఫ్యాషన్ క్లాత్ షోరూంలో సేల్స్ వర్కర్‌గా వడ్డెపెల్లి శివకుమార్ పని చేస్తున్నాడు. ఈ నెల 9న రాత్రి 9 గంటల ప్రాంతాన షాపు బంద్ చేసిన తర్వాత ఇంటికి వెళ్లడానికి తన ద్విచక్ర వాహనం స్టార్ట్ చేయ బోయాడు. పలుమార్లు కిక్ రాడ్‌ను కొట్టిన స్టార్ట్ కాలేదు. ఈ విషయాన్ని తన కుమా రుడికి ఫోన్ చేసి తీసుకెళ్ల మని చెప్పాడు. ఈ లోపు అలసి పోయిన శివకుమార్ సమీ పంలోని షాపుకు వెళ్లి థమ్సప్ కూల్ డ్రింక్ కొనుగోలు చేసి తాగాడు. తిరిగి షోరూమ్ వద్దకు వెళ్లి మెట్లపై కూర్చొని సేద తీర్చుకున్నాడు. ఆ కొద్ది సేపట్లోనే గుండెపోటుతో అస్వస్థత పాలైయి కింద పడి పోయాడు దీనిని గుర్తించిన అక్కడి సహచర వర్కర్‌లు 108 వాహనానికి ఫోన్ చేశారు. అది కాస్తా ఆలస్యమై రాగా ఆసుపత్రికి తీసుకెళ్లారు. 108 సిబ్బంది సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు అప్పటికే చనిపోయాడు అంటూ చెప్పారు. ఇంతలో చేరుకొన్న కుటుంబ సభ్యులు శివకుమార్ మృత దేహాన్ని సొంత ఊరైనా దుగ్గొండి మండలం నాచిన పల్లిలోని ఇంటికి తీసుకెళ్లారు. బతుకమ్మ, దసరా పండుగ వేడుకలకు ముందు ప్రారంభమైన కాసం ఫ్యాషన్ క్లాత్ షోరూమ్‌లో ఈ అపశృతి చోటుచేసుకోవడంపై చర్చసాగుతుంది.

ఇందిరా మహిళా శక్తి లక్ష్యం చేరుకోవాలి

- ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి
- వీసీలో పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం లక్ష్యాన్ని చేరుకోవాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ఇందిరా మహిళాశక్తి పథకం అమలు తీరుపై హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి అన్నిజిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓలు, మెప్మా బాధ్యులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లో పరిష్కారానికి ప్రతి జిల్లాలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలోని పలుజిల్లాల్లో దరఖాస్తులు పరిష్కరించకపోవడం వారితో మాట్లాడి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఆయాజిల్లాల్లో వచ్చిన మొత్తం దరఖాస్తులు ఎన్ని, పరిష్కారానికి అర్హత సాధించినవి ఎన్నో ఆరా తీశారు.

మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు ప్రతి పనికి గడువు విధించి పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి గణేష్, ఎల్ఆర్ఎస్ నోడల్ ఆఫీసర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన ట్రాఫిక్ కానిస్టేబుల్ పోశాల కొండల్‌కు సెల్‌ఫోన్ దొరకగా బాధితుడికి ఫోన్ చేసి అప్పగించారు. హనుమకొండలోని శ్రీ బాలాంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం అన్వేష్ కుమార్, కొండల్ ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్నారు. వారికి సమీపంలో సెల్‌ఫోన్ దొరకడంతో ఫోన్‌చేసి బాధితులకు సమాచారం అందించి చివరికి బాధితునికి అప్పగించారు. బాధితులు ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

ఎంపికైన ఉపాధ్యాయులు రిపోర్టు చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ, హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు హనుమకొండ జిల్లాలో డిఎస్సి 2024 నందు నియామక పత్రాలు పొందిన 169 మంది అభ్యర్థులు విధిగా డీఈవో కార్యాలయంలో ఈ నెల11 లోగా విధిగా రిపోర్టు చేయాలని డిఈఓ వాసంతి కోరారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా రవీందర్

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ ఉద్యమకారులఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన భాషబోయిన రవీందర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమశ్రీనివాస్ గురువారం రమేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ జిల్లా ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.గత రెండు ఏళ్లుగా హనుమకొండ జిల్లా ఫోరమ్ చేస్తున్న ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసినందుకుగానూ,తన సేవలు గుర్తించి మళ్ళీ జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు, తోటి ఉద్యమకారులకు రవీందర్ కృతజ్ఞతలు

ఎంపీ అభిషేక్‌సింగ్‌ను కలిసిన నిమ్మాని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హైదరాబాద్‌లో గురువారం జరిగిన రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ లీగల్ సెల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు అభిషేక్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ అంశాల గురించి చర్చించారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

నవతెలంగాణ-శాయంపేట



పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మండలంలోని ప్రగతిసింగారంలో గురువారం కాంగ్రెస్ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఎలమంచి జయపాల్ రెడ్డి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆయన పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వార్డు సభ్యులు బత్తిని కుమార్, డాక్టర్ సమ్మయ్య, ఆదిరెడ్డి తోపాటు మరో 50 మంది పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.మండలంలోని మైలారం, ప్రగతి సింగారం, గట్లకానీపర్తి గ్రామాలలో ఏర్పాటుచేసిన బతుకమ్మ తల్లి విగ్రహాలను ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు బోనెపల్లి రఘుపతి రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ జెడ్పీటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పండుగలను రాజకీయం చేయవద్దు : మంత్రి పొన్నం

నవతెలంగాణ-భీమదేవరపల్లి



పండుగలను రాజకీయం చేయడం సరికాదని రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ కొత్తకొండ గ్రామాల బతుకమ్మ ఉత్సవాలను గురువారం పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనాదిగా తెలంగాణ అక్కాచెల్లెళ్లు బతుకమ్మ ఆడుతుంటే ఏమీ తెలియనట్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలోని బతుకమ్మను ప్రవేశపెట్టినట్లు చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. అధికారులు స్థానిక నాయకులతో కలిసి బతుకమ్మ ఉత్సవాలకు ఇబ్బందులు ఏర్పడకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు . ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రూ.2లక్షల రూపు రుణమాఫీ అందరికీ చేసి తీరుతామని పేర్కొన్నారు. అర్హులైన రైతులకు రెండు లక్షల పైన ఉన్నవారికి కూడా దశలవారీగా రుణమాఫీ చేసేందుకు ప్రణాళికలు తయారుచేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ నాయకులు కొలుగూరి రాజు ఆదరి రవీందర్ చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యరంగాలకు ప్రభుత్వం పెద్దపీట





- ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం
- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సీఎం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి నాలుగోసారి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశానని, నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్స చేసుకున్న బిల్లులు సమర్పించిన 30 రోజుల్లో సీఎంఆర్ చెక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచిందని, నిమ్స్‌లో అత్యవసర వైద్య చికిత్సకు ఎన్ఓసీ అందిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీచేయడమే కాక, ఇటీవల డీయస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి అందజేసినట్లు తెలిపారు. అన్నివర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రజాపాలన చేస్తూ నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. అనంతరం 23 మందికి మంజూరైన రూ.8.50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

దుర్గమ్మకు ఎమ్మెల్యే పూజలు

మండలంలోని మాందారిపేటలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎమ్మెల్యే దుర్గాదేవిని దర్శనం చేసుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, నిర్వాహకులు శాలువాతో ఎమ్మెల్యేను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్లు వైద్యుల వెంకట రాజిరెడ్డి, శానం కుమారస్వామి, మాజీ జెడ్పీటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతిరెడ్డి, నాయకులు చిందంరవి, మార్కండేయ, కట్టయ్య, రాజేందర్, రవిపాల్,రాజు, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంఆర్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయసేవ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం




నవతెలంగాణ నయీంనగర్

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం (వరల్డ్ మెంటల్ హెల్త్ డే) ను పురస్కరించుకొని, వరంగల్ , హనుమకొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ బీవీ.నిర్మలా గీతాంబ హాజరై మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యల పట్ల ఓపెన్ మైండ్‌సెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. పనిఒత్తిడి, నిద్రలేమి , ఆహారపు విధానాలలో మార్పులు, నిరంతర విచారం , మానసిక స్థితి మార్పులు వంటివాటి వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. మీ కుటుంబం , మీ మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సరైన ఆరోగ్యకరమైన జీవనశైలిని నేర్చుకోవాలి , అమలు పరుచుకోవాలి అని తెలిపారు. వరంగల్ జిల్లా డిఎమ్హెచ్ఓ మాట్లాడుతూ రోగ నిర్ధారణ, వారి సంకేతాలు, లక్షణాల ఆధారంగా సరైన మానసిక ఆరోగ్య చికిత్సలు బాధిత వ్యక్తికి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్యంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు . ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా న్యాయమూర్తులు మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు యం.సాయికుమార్, జె.ఉపేందర్ రావు, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, డా.గోపాల్ రావు, డా.భరత్ కుమార్ (సైకియాట్రిస్ట్), డా.సయ్యద్ అహ్మద్, డా.ప్రహసిత్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





హనుమకొండ నగరంలోని ప్రముఖ వాగ్దేవి విద్యా సంస్థల ఆవరణలో కొలువై ఉన్న వాగ్దేవి అమ్మవారి దేవస్థానం నందు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు మూల నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని వాగ్దేవి సరస్వతీ మాతను వివిధ రకాల పుష్పాలతో అలంకరించినారు. సుప్రభాత సేవ, నవ కలశ పంచామృత స్నపనం, వివిధ రకాల ఫలామృతాలతో అభిషేకం, గణపతి హవనం, మారుతి హవనం, నవ చండీ హవనం, సహస్ర కమల అర్చన, అక్ష రాభ్యా సములు ఇత్యాది పూజలతోపాటు మహా మంగళహారతి, నిత్యాన్నదా నం, శారదాకల్పం ప్రకారం నవావరణ అర్చన మంత్రపుష్పం ఎంతో ఘనంగా కన్నుల పండుగగా కళాశాల యాజమాన్యం చందుపట్ల దేవేందర్ రెడ్డి, వాణీదేవి, వాహి నీదేవిలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, భక్తులు ఈ పూజల్లో పాల్గొని వాగ్దేవి అ మ్మవారిని దర్శించుకొని వాగ్దేవి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నారు.

ఐనవోలు : శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు ఎనమిదవ రోజు మహాదుర్గ అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. త్రిపురోపనిషత్ పారాయణము, దేవ్యూపనిషత్ పారాయణము, ఆవరణ పూజ, సువాసిని పూజ నిత్యాహ్నికము, శ్రీసూక్త పారాయణము, మహానైవెద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ, విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్‌శర్మ, నందనం మధుశర్మ పాల్గొన్నారు.

సుబేదారి : న్యూ శ్యాయంపేటలో ఇంటింటా సద్దుల బతుకమ్మ పండగ ఘనంగా జరిగింది. 31వ డివిజన్‌లో కుసుమ కవిత పెద్దగా పూలు పేర్చి బతుకమ్మను తయారు చేసి చెరువు కట్ట దగ్గర ఆట పాటలతో కుటుంబ సభ్యులు లలిత చైతన్యతో బతుకమ్మ ఆడారు.

గౌడన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

కాటమయ్య రక్ష కిట్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు, వృత్తి అధారిత కుటుంబాలకు అండగా ఉంటుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ సోదరులకు కాటమయ్య రక్షాకిట్‌లను పంపిణి చేశారు. పండుగ వేళ గౌడన్నలకు రక్షకిట్‌లను నా చేతుల మీదుగా పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. ప్రభుత్వం తరపున అందిస్తున్న కిట్ వలన ప్రాణాపాయ స్థితుల నుంచి కాపాడుకోవచ్చునని పేర్కొన్నారు. గౌడ కులస్తులకు జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాటమయ్య రక్షణ కవచం జిల్లా హెడ్ ట్రైనర్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాటమయ్య రక్షణ కవచం గీతా కార్మికులకు ఒక వరంఅని ఈ సేఫ్టీ మోకును అందిస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృ తజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్, జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, కేజీకేఎస్ జిల్లాగౌరవ సలహాదారులు మోడం రాజేందర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా వెనుకబడినశాఖ అధికారి రాంరెడ్డి, గౌడ్ కుల నేతలు, నాయకులు, ఎక్సైజ్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట లో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలనివిశ్వబ్రా హ్మణ సంఘం మండల నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు సలేంద్ర రవీంద్ర చారి, ప్రధాన కార్యదర్శి వినుకొండ సురేంద్ర చారి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని, వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రతిష్టకొరకు గుడి నిర్మాణం కోసం 5గుంటల స్థలం కేటాయించాలని, నిరుపేద విశ్వబ్రాహ్మణులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, విశ్వబ్రాహ్మణ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేదలను ఆదుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని ఎమ్మెల్యే జీఎస్ఆర్ ను కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామఅధ్యక్షులు ఉప్పునూతల ప్రసాద్, నాయకులు వినుకొండ శంకరాచారి, ఓంకార్, రాంగోపాల్, సత్యం, చంద్రమూర్తి పాల్గొన్నారు.

రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట



ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన తాపీమేస్త్రి ఎల్లబోయిన నారాయణ కుటుంబానికి మంజూరైన రూ. 20 లక్షల ప్రమాద బీమా చెక్కును గురువారం నామినీకి ఏపీజీవీబీ ఏజీఎం పిఎస్ చైతన్య అందజేశారు. మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో ఆర్థికఅక్షరాస్యత అవగాహనపై కళాజాత బృందం ద్వారా బ్యాంకు అందించే సేవలను, మొబైల్‌బ్యాంకింగ్, వ్యవసాయ పంట రుణాలు, మహిళా సంఘాల రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, డిపాజిట్స్ పై అత్యధిక వడ్డీ, బీమా పథకాలు, సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం చైతన్య పాల్గొని మాట్లాడుతూ బ్యాంకు అందించే సేవలను ప్రతి ఖాతాదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన పథకాలలో ప్రతి ఖాతాదారుడు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మల్లేష్, డివో శ్రీనివాస్, ఎఫ్ఎల్సి కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్, బీడియం రంజిత్, బ్యాంకు మిత్రలు భాస్కర్, కుమారస్వామి, నాగరాజు, ఖాతాదారులు పాల్గొన్నారు.

డీడబ్ల్యూఓగా జయంతి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ డి డబ్ల్యూ ఓ గా జయంతి బాధ్యతలు స్వీకరించారు. గురువారం హనుమకొండ జిల్లా మహిళా,శిశు,దివ్యాంగుల, వయోవృదుల శాఖ జిల్లా అధికారిగా జె.జయంతి పదోన్నతిపై జనగామ జిల్లా నుండీ హనుమకొండ జిల్లా అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ వెంకట్రాం, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ఎన్ఐటి 66వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌లో 66వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని డిఆర్‌డిఓలో విశిష్ట శాస్త్రవేత్త క్షిపణులు, వ్యూహాత్మక వ్యవస్థల డైరెక్టర్ జనరల్ ముఖ్య అతిథి యు.రాజా బాబు సమక్షంలో ఉత్సవాలు సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధంలో సాంకేతికతలో కొత్తపోకడలు, ఆత్మనిర్భర్ భారత్ ను సాధించడంలో ముఖ్యంగా దేశరక్షణరంగంలో ఆవిష్కరణల కీలక పాత్రను చెప్పారు. ఎన్ఐటి వరంగల్‌కు 1959లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పునాదిరాయి వేశారని ఇది దేశవ్యాప్తంగా ఉన్న 31 ఎన్ఐటిల్లో పురాతనమైనదన్నారు.ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్అండ్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో అధ్యాపకులు, విద్యార్థుల ముఖ్యమైన సహకారాన్ని హైలైట్ చేశారు. వీడియో ప్రదర్శనద్వారా సంస్థ విజయాలు, ఉన్నత విద్య, పరిశోధనపై దాని ప్రభావాన్ని ప్రదర్శించారు. క్యాంపస్‌లైఫ్ సారాంశాన్ని సంగ్రహించే కాఫీ టేబుల్ పుస్తకాన్ని కూడా బాబు విడుదల చేశారు. విశిష్ట పూర్వ విద్యార్థి అవార్డులు -2024 వారి వృత్తిపరమైన నైపుణ్యం ప్రదర్శించిన ప్రముఖ పూర్వ విద్యార్థులకు అందించారు. ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్అలుమ్నిఅఫైర్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసరావు అవార్డు గ్రహీతల విజయాలను హైలైట్ చేశా రు. అనంతరం పీఆర్‌మోహన్ అవార్డులపంపిణీ, అస్మాన్‌అవార్డు, ఫౌండేషన్ డేక్విజ్ బహుమతులు ప్రదానం చేశారు. ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ అలుమ్ని అఫైర్స్ డీన్‌ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసరావు, పూర్వవిద్యార్థుల వ్యవహారాల అసోసియేటెడ్ డీన్ ప్రొఫెసర్ టి.మహేష్ బృందం కార్యక్రమాన్ని నిర్వహించారు

అంబరాన్నంటిన సద్దుల 'బతుకమ్మ' సంబురాలు

- వైభవంగా ముగిసిన పూల జాతర
- ఉట్టిపడిన తెలంగాణ సంప్రదాయం
- గౌరమ్మకు వీడ్కోలు పలికిన మహిళా లోకం
- వేడుకల్లో కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు
- జలాశయాల వద్ద పోలీసుల బందోబస్తు









నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అతివలసందడి...గాజులసవ్వడి..చప్పట్లదరువు..అలసటలేని ఆటలు... భక్తి, బతుకమ్మ, గౌరమ్మ పాటలతో పాటు జీవన సంస్కతిని ప్రతిబింబిం చే బతుకు గేయాలతో 'బతుకమ్మ' మురిసింది. రంగురంగుల పూలతో తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న 'గౌరమ్మ' పరవశించింది.

గురువారం జిల్లాలో 'సద్దుల బతుకమ్మ సంబురం' అంబరాన్ని తాకింది. సద్దుల బతుకమ్మ ఉత్సవం సరికొత్త శోభను సంతరించుకుంది. పల్లెలు, పట్టణ నగరాలు పూలవనాలను తలపించాయి. తెలంగాణఅంటేనే బతుకమ్మ సంబురాలు. సెప్టెంబరు లేదా అక్టోబరు మాసం వచ్చిందంటే ఊరూ, వాడల్లో బతుకమ్మ వేడుకల కోలాహలం మొదలవుతుంది. ఈసారి కూడా అక్టోబరు 2న మొదలైన బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు అద్దంపడుతూ అందరిమదిలో ఉత్సాహాన్నినింపుతూ ఘనంగా సాగాయి.రోజుకొక రీతిన పూలనుకూర్చి, పేర్చి బతుకమ్మలను తీర్చిదిద్ది తమ భక్తిభావాన్నిచాటుకున్న మహిళలు చివరి రోజైన గురువారం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు, బాలికలు రంగురంగుల తీరొక్కపూలతో బతుకమ్మలను తయారు చేసి ఇళ్ల నుంచి ఊరేగింపుగా బయలుదేరి శోభాయమానంగా దేవాలయాలు, జలాశయాల వద్దకు చేరుకుని ఆడిపాడారు. చిత్తూచిత్తుల బొమ్మ శివునిముద్దుల గుమ్మ... బతుకమ్మ బతుకమ్మఉయ్యాలో..బంగారుబతుకమ్మఉయ్యాలో...వంటిపాటలతో మార్మోగాయి.

అనంతరం పరస్పరం వాయినాలు ఇచ్చుకుని గౌరమ్మ, బతుకమ్మలకు నమస్కరించి.. పోయిరా బతుకమ్మ.. పోయిరావమ్మా.. బతుకునిచ్చే బతుకమ్మ సల్లంగా చూడమ్మా.. మళ్లొచ్చే ఏటికి రావమ్మా.. అంటూ మహిళలు బతుకమ్మలను జలాశయాల్లో నిమజ్జనం చేసి చేతులెత్తి ప్రణమిల్లి వీడ్కోలు పలికి తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. ఎంగిలి పూలతో ప్రారంభమైన బతుకమ్మ సంబురం సద్దుల బతుకమ్మతో ముగిసింది. ఉదయం నుంచే పట్టణ, నగరాల్లో పండగ వాతావరణం కనిపించింది. గునుగు, చామంతి, బంతి, వివిధ రకాలపూల అమ్మకాలతో మార్కెట్లు రద్దీగా మారాయి. అందంగా అలంకరించిన బతుకమ్మలు ఆకర్షణగా నిలిచాయి. జిల్లా కేంద్రాలు, పట్టణ, నగరాల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మంత్రులు, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని కొన్నిచోట్ల ఆకస్మాత్తుగా ఆకాశం మేఘావృతమై వర్షం కురియడంతో బతుకమ్మ సంబురాలకు కొంత ఆటంకం ఏర్పడింది.

తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆర్థికవృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడీకరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలియచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం ఈ పుస్తకంలో పొందు పరిచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఫార్మాస్యూటికల్స్‌తో సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్రం వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, సహాయక విధానాలు గణనీ యమైన పెట్టుబడులు, ఆర్థికవృద్ధి, ఉపాధి అవకాశాలను తెలియ చేస్తూ ప్రణాళికా శాఖ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. సమగ్ర సమాచారంతో పుస్తక రూపకల్పనలో భాగస్వాములైన అన్ని విభాగాల అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి బాబూరావు, గణాంక అధికారి బి.జవహర్‌లాల్ పాల్గొన్నారు.



అంబరాన్నంటిన సద్దుల సంబురం

పూల వనమైన గ్రామాలు
ఆటపాటలతో హోరెత్తిన పల్లెలు
ఘనంగా బతుకమ్మ నిమజ్జనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంతి పూలతోట ఉయ్యాలో... ఇద్దరక్కచెల్లెళ్ల ఉయ్యాలో...ఇలా గురువారం మండలంలోని పల్లెల్లో ఎక్కడా చూసిన సద్దుల బతుకమ్మ సంబరాలు ఆటపాటలతో హోరెత్తాయి. మహిళలు, చిన్నారులు ఉదయాన్నే లేచి స్నానాలు ఆచరించి నియమ నిష్ఠలతో గునుగ పూలు, తంగేడు, బంతి, చామంతి, గడ్డిపూలు, అల్లి పూలు, టేకు, గులాబీ ఇలా తీరొక్క పూలతో తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మలు పోటాపోటీగా పేర్చి తోడుగా చిన్న బతుకమ్మలు తయారు చేసి గౌరమ్మను పూజించారు.సద్దుల బతుకమ్మ ఆడటానికి ఇతర రాష్ట్రాలు,దేశాల నుంచి మహిళలు విచ్చేసి సాయంత్రం నుంచి తెల్లవారుజామున వరకు ఆటపాటలతో నత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ ఒక ప్రత్యేకతను సంత రించుకుంది.గడ్డిపూలను దైవంగా కొలిచే తెలంగాణ సంస్కతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా మండల కేంద్రమైన తాడిచెర్లతో పాటు అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మను వేడుకలను ఘనంగా నిర్వహించి, తెల్లవారుజామున చెరువుల్లో నిమజ్జనాలు చేశారు.

చిట్యాల : మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ని చిట్యాల చింతలపల్లి వెంకటరావుపల్లి సి గ్రామాల్లో మహిళలంతా ఒకచోట చేరి ఆటపాటలతో అలరించారు. తీరక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఆటపాటలతో మహిళలు పాటలు పాడుతూ సంబరాలతో నిమజ్జనం చేశారు. మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు జరుపుకునేందుకు గ్రామ పంచాయతీ ఏర్పాటుచేసిన ప్రాంగణాలు కోలా హాలంగా మారాయి ఈ కార్యక్రమాల్లో పిల్లలు మహిళలు నూతన వస్త్రాలను ధరించి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

టేకుమట్ల : మండలంలోని అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు సంబరాలతో వెంట వర్షం కురిసిన వర్షంలో సైతం బతుకమ్మను ఎత్తుకొని కోలాటాలతో నత్యాలతో ఆకర్షణీయమైన పాటలతో అందమైన పూల అలంకరణతో గౌరమ్మను ఆరాధిస్తూ ఒక అందమైన పూల వనంలా అనిపించింది. ప్రతి సంవత్సరం వచ్చే ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రత్యేకగా నిలిచినటువంటి బతుకమ్మ పండుగను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించి మహిళలకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా పోలీస్ సిబ్బందితో పాటు ఏర్పాటు చేశారు.



టేకుమట్లలో..



చిట్యాలలో..



గణపురంలో..



మల్హర్‌రావులో...



మొగుళ్లపల్లిలో..



రేగొండ : మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ముఖ్య కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి పాటలతో ఆడిపాడారు. కోలాట నత్యాలతో ఆకట్టుకున్నాయి. ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఒక్కేసి పువ్వేసి చందమామ.. చిత్తు చిత్తుల బొమ్మ అంటూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశీధర్ రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మలను తీసుకువెళ్లారు. మండలంలోని రంగయపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఎస్. సందీప్ కుమార్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

మొగుళ్లపల్లి : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలు గురువారం జరిగాయి. మహిళలు బతుకమ్మలతో తరలివచ్చి బతుకమ్మ పాటలు ఆడిపాడి పండుగను జరుపుకున్నారు. చిన్న, పెద్ద తేడాలేకుండా పిల్లలు వద్దులు కూడా పాలు పంచుకొని ఆనందంగా జరుపుకున్నారు. బతుకమ్మలతో ఆడేటందుకు వెళ్తున్న సమయంలో వర్షం రావడంతో మహిళలు కొంత అసంతప్తికి లోనైనారు.గత బతుకమ్మ పండగకు ప్రజా ప్రతినిధులు డిజె సౌండ్, పాటలు ఏర్పాటు చేసినప్పడు ఎంతో హుషారుగా ఆడిన మహిళలు ఈ సంవత్సరం డిజె వేడుకలు ఏర్పాటు చేయకపోవడంతో చాలా మంది మహిళలు ఎంతో నిరుత్సాహానికి గురయ్యారు. ఈ సారి బతుకమ్మ పండుగ వేడుకలు నామ మాత్రంగా జరిగాయి.

గణపురం : మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పసుపు ముద్దను గౌరమ్మగా చేసి పూజించే మహా పవిత్రమైన బతుకమ్మని పువ్వులనే పూజ చేసే విధానం ప్రతి ఇంటి ఆడపడుచు అమ్మవారిగా కొలుస్తూ భగవంతుని నామస్మరణ చేస్తూ పాటలు పాడుతూ భక్తి పరవశంతో ఆడపడుచులంతా నత్యాలు చేస్తూ కుల మతాలకు అతీతంగా జరుపుకున్నారు పండుగని గౌరమ్మ యొక్క ఆశీర్వాచనలు గ్రామ ప్రజలపై ఉండాలని అన్నారు. డప్పు చప్పులతో మహిళలు బతుకమ్మ లను పట్టుకొని ఆట పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ ఆట స్థలంలో ఏర్పాటుచేసిన డీజే బాక్సు లతో నత్యాలు చేస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా పెద్ద ఎత్తున మహిళలు హాజరై బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

తీజ్ ఉత్సవాలు లంబాడీల సంస్కతీ, సంప్రదాయాలకు ప్రతీక

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ భూపాలపల్లి టౌన్

తీజ్ ఉత్సవాలు లంబాడీ, గిరిజనుల సంస్కతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని కమలాపూర్, గొల్లబుద్దారం గ్రామాలల్లో జరిగిన లంబాడీల తీజ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తీజ్ పండుగలో లంబాడీలంతా ఏకతాటిపైకి వచ్చి ఉత్సవాలు నిర్వహించు కోవడం అభినందనీయమని పేర్కొన్నారు. తీజ్ ఉత్సవాలు ప్రతి ఏటా లంబాడీ కులానికి చెందిన పెళ్లికాని యువతులు ఎంతో నిష్ఠతో నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో గోధుమ విత్తనాలను పెంచుతారని, అవి మొలకెత్తిన తర్వాత యువతులు తమ తలపై పెట్టుకుని నాట్యం చేస్తూ



ఆట పాటలతో ఈ ఉత్సవాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. గిరిజనుల అభివద్ధి, సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు లంబాడా సోదరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మండలంలోని అడ్వాలపల్లి గ్రామ గిరిజన తండాలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాజ్ నాయక్ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెళ్ళిడుకొచ్చిన గిరిజన యువతులకు ఇది ఎదురుచూస్తున్న వేడుక నచ్చిన వరుడు రావాలని కోరుతూ యువతులు భక్తితో కొలిచే తీజ్ వేడుకలతో ఆయారే తీజ్ అంటూ ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా గిరిజనులు తమ సంస్కతి, సంప్ర దాయాలను పాటిస్తూ తీజ్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. బంజారాల భాషలో తీజ్ అంటే 'ఎర్రని ఆరుద్ర, నారు' అనే రెండు అర్థాలు. తండాలోని పెద్దమనిషి ఇంటి ఎదుట ప్రత్యేకంగా పందిరిని ఏర్పాటు చేస్తారు. పెళ్లికాని యువతులు తండా పెద్దమనిషి సహాయంతో బుట్టలు కొనుగోలు చేసి ప్రత్యేకంగా అలంకరించి, మట్టి పోసి గోధుమలు చల్లుతారు. ఈ బుట్టలను పందిరిపై ఉంచుతారు. తండాలోని యువతులు బుట్టలపై రోజుకు మూడుసార్లు నీరు పోస్తుంటారు. తొమ్మిది రోజులు కొలిచే క్రమంలో యువతులు రోజుకు ఒక్కపూట మాత్రమే భోజనం చేస్తారు.



డీఎస్సీలో సత్తాచాటిన గోర్లవీడు అభ్యర్థులు

అభ్యర్థులను సన్మానించిన హెల్పింగ్ హాండ్స్ యూత్ నాయకులు


నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలంలోని గోర్లవీడు గ్రామంలో ఒకే సారి ఎనిమిది మంది డీఎస్సీ 2024 లో సత్తా చాటి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడంతో గురువారం గ్రామంలోని హెల్పింగ్ హాండ్స్ యూత్ నాయకులు వారిని వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ.. వీరి ఎంపిక పండగ పూట కావటంతో వారి కుటుంబాలతో పాటు గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొందనీ గోర్లవీడు చరిత్రలో ఒకే రిక్రూట్మెంట్ లో ఎనిమిది మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందడం ఇదే మొదటిసారి అని తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ టీం సభ్యులు తోట విష్ణు, రాజ పాల్ రెడ్డి,గోపు సునీల్ రెడ్డి, చీదురాల రవితేజ,దుబాసి రమేష్,దొడ్ల రాజు,రపాక బబ్లులు సకినాల సంతోష్ లు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం మైలారం వద్ద శుక్రవారం జరుగనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన పనులను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించాలి. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం గణపురం మండలం, మైలారంలో ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు



శంకుస్థాపన చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం10 గంటలకు మొదటి దశలో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఇట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో, ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

దుర్గా భవాని వద్ద మహాన్నదానం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాళేశ్వరం దుర్గ భవాని వద్ద గురువారం నవరాత్రుల సందర్భంగా మాడుగుల శ్రీకాంత్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో దుర్గాభవాని కమిటీ సభ్యులు పుర ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

దొంగ తనం కేసులో నిందితుడు అరెస్ట్

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

ట్రాక్టర్ ట్రాలీ దొంగతనం కేసులో నిందితుడుని గురువారం అరెస్ట్ చేసినట్లు చిట్యాల సి ఐ మల్లేష్, స్థానిక ఎస్సై అశోక్ తెలిపారు.సి ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గణేష్ పల్లె గ్రామానికి చెందిన వల్లాల రాజు నారాయణ ట్రాక్టర్ ట్రాలీని గత ఫిబ్రవరి నెలలో తన వ్యవసాయ క్షేత్రం వద్ద ఉంచగా ట్రాక్టర్ ట్రాలీ అపహరణకు గురైంది. ట్రాలీ యజమాని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.గురువారం కొరికిషాల గ్రామ శివారులో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా బద్దంపల్లె గ్రామానికి చెందిన యాళ్ల చిరంజీవి ట్రాక్టర్ లో ఇసుక లోడుతో వెళుతుండగా ట్రాక్టర్ ట్రాలీ కి సంబంధించిన పత్రాలు సరిగా లేకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు దర్యాప్తు చేయగా ట్రాక్టర్ ట్రాలీని దొంగిలించినట్లు గుర్తించి నిందితుడుని అదుపులోకి తీసుకుని అతని పై కేసు నమోదు చేసుకుని ట్రాలీ ని స్వాధీనం చేసుకున్నట్లు సి ఐ తెలిపారు.ఈ కేసులో నిందితుడుని పట్టుకోవడానికి చాక చక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ సారంగపాణి, హెూం గార్డు రవి ని సి ఐ అభినందించి రివార్డు అందించారు.

మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం అడవి ముత్తారం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పని తీరు తెలుసుకుని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. పోలీసులు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్



పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, పిఎస్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి మహేంద్ర కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయిపై, పేకాటపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. మండలంలో ఎలాంటి చర్యలకు దిగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సత్వరంగా పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్లోని రికార్డులను ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కాటారం డిఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, కాటారం సీఐ నాగార్జున రావు, స్థానిక ఎస్ఐ మహేంద్ర కుమార్, సీసీ ఫసియొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో శ్రీచక్ర పూజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో పెద్దతూండ్ల గ్రామంలోని హనుమత్ సహిత శ్రీ మద్రాజరాజేశ్వరి పంచాయతన ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీచక్రపూజ, పంచాయన శ్రీచక్రపూజలు షోడశోచారపూజ, షోడోపచారపూజ, లక్ష్మీవాహనం, లక్ష్మీ అష్టోత్తర లలితా సహస్రనామ, దశశ్లోక పారాయణములు, శతచండి పారాయణం పూజ, లలితా సహస్ర నామపారాయణం, హోసనం, శతచండి పారాయణం ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య దంపతులు, తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు దంపతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో దోబీలను నియమించాలి

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని ఉన్న రాంబాబు లాండ్రీ షాప్ 35 వసంతాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా ఆయన గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత పాల్గొని,మాట్లాడుతూ ప్రజల జీవన విధానంలో రజకుల పాత్ర మరువలేనిదివారి స్వచ్ఛమైన సేవ దృక్పథాన్ని పరిశుభ్రతకు మారుపేరుగా నిలిచేవారే ఈ రజక వత్తిని చేపట్టిన వారు, వారిని మనం ఎంతైనా గుర్తించాల్సి ఉందని తెలియచేస్తూ ఈ సామాజిక వర్గం చాలా వెనుకబడి ఉన్నందున వీరిని ప్రభుత్వ వసతి గృహాలలో దోబీలుగా నియామకం చేసి వారి జీవన అభివద్ధికి సహాయ పడాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఎందుకంటే నేటి కాలంలో ఎలక్ట్రిక్ వస్తువులు వచ్చిన తర్వాత వారి వృత్తి కుంటు పడిపోయింది, అనడంలో సందేహం లేదు .ఈ విషయాన్ని దష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆ వైపునకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు ఎల్కటి శరత్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టులు అందజేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని కుదురు పల్లికి చెందిన క్రీడాకారులను ప్రోత్స హించేందుకు దసరా పండగని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్‌కు కొత్త గూడెం టీమ్‌కు గురువారం సాయంత్రం టీషర్ట్స్ స్పాన్సర్ చేసిన డాక్టర్ దొడ్ల అశోక్ ఆర్ఎంపి ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ప్రజాప్రతినిధులు క్రీడాకారులు పాల్గొన్నారు.



శివాలయంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని సూరారం శివాలయంలో గురువారం శరన్ నవరాత్రుల సందర్భంగా భక్తులకు టీచర్లు చల్ల మొండయ్య దంపతులు బండం రాజిరెడ్డి దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరన్ నవరాత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత


నవతెలంగాణ-కోల్‌బెల్ట్


జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో గురువారం సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ హబీబ్ హుస్సేన్ ఆరుగురికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ ఉద్యోగం పొందడమే కాదు క్రమ శిక్షణతో పనిచేయాలని, రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరించాలని, అనవసర నాగాలు లేకుండా పట్టుదలతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, డివై పిఎంలు రాజు , క్రాంతి కుమార్, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు రామచందర్, ఐ ఎన్ టి సి నాయకులు జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి గోదావరిలో మునిగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో పసుల మల్లయ్య(50) చేపల వేటకు వెళ్లి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం గోదావరిలో మల్లయ్య చేపలు పట్టేందుకు వెళ్లి తిరిగి రాక పోవడంతో గురువారం గోదావరి తీర ప్రాంతంలో గజ ఈతగాలతో వెతుకుతుండగా మృతదేహం కనిపించింది. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలను సేకరించారు.





కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన బీజేవైఎం నాయకులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల బీజేవైఎం నాయకులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను గురువారం కలిసి వారికి మహాదేవపూర్ మండ లంలోని పలు సమ స్యలు తెలియజేశారు. మండ లాల్లోని గ్రామాలలో జరగాల్సిన అభివృద్ధిని గురించి వివరించారు. మహాదేవపూర్ మండలంలో నడుస్తున్న ఇసుక క్వారీల ద్వారా ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి ఇసుక లారీలు గ్రామాలనుండి వెళ్లడం వల్ల పంట పొలాలు మరియు ప్రజల ఆరోగ్య సమస్యలపై ఇబ్బంది కలుగుతుందని వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రైతుల సమస్యలను బండి సంజయ్‌బీజేవైఎం నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు లింగంపేల్లి జోగేశ్వర్ రావు బీజేవైఎం మహాదేవ్‌పూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, మండల ప్రధాన కార్యదర్శి పోట్లసిరి శ్రీకాంత్, నారం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ కోటా వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు తీరని అన్యాయం

సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈ డబ్ల్యూ ఎస్ కోటా వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు తీరని అన్యాయం జరిగిందని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ-2024 నియామకాల లో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఖాళీలు మైదాన ప్రాంత గిరిజనేతర్లతో భర్తీ చేయడం ద్వారా ఈడబ్ల్యూఎస్ కోట వల్ల గిరిజన ప్రాంతం లోని ఏజెన్సీ అభ్యర్థుల మార్కులు మెరిట్ లో వచ్చినా కూడా ఉద్యోగం రాకపోవడంతో అన్యాయం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఖాళీలు ఏజెన్సీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలి జీవో ఎంఎస్ నంబర్ త్రీ 3 నీ పునరుద్ధించాలని, గిరిజనులకు కల్పించిన పది శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో జీవో నెంబర్ ఎంఎస్ 24 ను పకడ్బందీగా అమలు చేసి న్యాయం జరిగేలా గిరిజన ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి ని తక్షణమే విడుదల చేయాలని, టి డబ్ల్యూ ఎస్ నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి అగ్ర కుల్లాలో నిరుపేదలమని చెప్పి నిమ్న వర్గాలకు ఎస్సీ ఎస్టీ బిసి లకు దక్కాల్సిన ఉద్యోగాల్లో మాకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డబ్ల్యూఎస్ కోట వల్ల మాలాంటి విద్యార్థులకు జరిగిన అన్యాయం పట్ల స్థానిక గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చూడాలి లేనియెడల నిరుద్యోగ ఏకం చేసి ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక 4
జనగామ
శుక్రవారం | అక్టోబర్ 11, 2024 | www.navatelangana.com

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బనుక శివరాజ్

నవతెలంగాణ-జనగామ



జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానుక శివరాజు యాదవ్‌కి వరించింది.ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ఖరారు అయింది. మార్కెట్ కమిటీ పాలకమండలిని ఎప్పుడో ప్రకటించవలసి ఉండగా జనగామ కాంగ్రెస్ లోని అంతర్గత కుమ్ములాట వలన ఆలస్యం అయిందని చెప్పవచ్చు. అధిష్టానం చోరువాతో ఇరు వర్గాల వాళ్లకు సర్ది చెప్పగా మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రకటనకు సుగమం అయింది. చాలా రోజుల నుంచి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి తీవ్ర పోటీ నెలకొనగా ఎట్టకేలకు కాంగ్రెస్ యూత్ నాయకులు బనుక శివరాజ్ పేరును ఖరారు చేస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఇదే మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో చాలా మంది ఉండగా వారికి సముచిత స్థానం కల్పిస్తామని అధిష్టాన చెప్పినట్లుగా తెలుస్తోం ది. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకే పాలక మండలి ప్రకటించినట్లుగా తెలుస్తుంది.

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి

యువజన కాంగ్రెస్ నాయకులు బానుక శివరాజు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, కొల్లూరు శివ కుమార్ వైస్ చైర్మన్‌గా, శీలం కొండల్ రెడ్డి, బానోత్ బస్సీ, నామాల శ్రీనివాస్, బొట్ల నర్సింగ్ రావు, బుర్రెడ్డి శ్రీలత రెడ్డి, మహమ్మద్ బాషా మియా, నీలం మోహన్, బండ కుమార్, తోటకూర రమేష్, గాదె రమేష్, వనపర్తి శ్రీనివాస్, నాగబండి రవీందర్‌లు నియమితులయ్యారు.

ఝాన్సీరెడ్డికి చైర్మన్ జంగా పరామర్శ



నవతెలంగాణ-పాలకుర్తి

తొర్రూరు పట్టణంలో ఇటీవలే జరిగిన వేదికప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పరకాల, నారాయణపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, పర్ణికరెడ్డిలు గురువారం హైదరాబాదులో గల ఝాన్సీ రెడ్డి స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు అండగా అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసి రాష్ట్రానికి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి సూచించారు. ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలని నియోజకవర్గ ప్రజలు నిత్యం వేడుకోవడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం లోని వడ్డిచర్ల గ్రామానికి చెందిన వట్టిపల్లి వీరస్వామి (40) ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వీరస్వామి పెద్దరామ్య పండుగ సందర్భంగా బతుకమ్మ కోసం పువ్వులు తెచ్చేందుకు వెళ్లారు. టేకు చెట్టు ఎక్కి పూవ్వును కోసే క్రమంలో ప్రక్కనే ఉన్న కరెంటు తీగలు చూడకుండానే కోయడం వలన కరెంటు షాక్ గురై కింద పడి గాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించగామరణించారు. మృతునికి భార్య అనిత,కూతురులు కావ్య, హరిత , కుమారుడు అనుచరణ్ ఉన్నారు.

కొమ్మూరికి పదవి రావాలని పూజలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని నారాయణపూర్‌లో జనగామ, చేర్యాల ప్రాంత అభివృద్ధి ప్రదాత, అపర భగీరథుడు పేద ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరుతూ దుర్గామాత పూజలు పాల్గొని నియోజకవర్గ కిసాన్ కో-ఆర్డినేటర్ జంగిటి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పెద ప్రజల గొంతుకను వినిపించడంలో ముందు ఉండడమే కాకుండా జనగామ నియోజకవర్గాన్ని అభివద్ధి పదంలో రాష్ట్రంలోనే అత్యున్నత స్థానంలో నిలబెట్టి దమ్ము ధైర్యం ఉన్న నేత అన్నారు. పేదప్రజల సంక్షేమ అభివృద్ధి పథకాలు మారుమూల గ్రామాలకు తీసుకుపోవడంలో ముందు ఉండే నాయకులు కాబట్టి కొమ్మూరి ప్రతాపరెడ్డికి సముచిత స్థానం కల్పించాలని ఆయన ప్రభుత్వానికీ విన్నవించారు.

హనుమకొండ ట్రాఫిక్ సిఐగా సీతా రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ నూతన ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ గా సీ తారెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నగరంలో ఎలాంటి ట్రాఫిక్ స మస్యలు లేకుండా ట్రాఫిక్ ఆంక్షలను ప్రతి ఒక్కరు కూ డా పాటించాలని కోరడం జరిగింది.

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పోలీస్ కమిషనర్



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో బుధవారం రాత్రి వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ కమీషనర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. మహా శివునికి పంచామత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవి వద్ద పూజలు నిర్వహించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామం లో తేలునరసయ్య (90) అనారో గ్యంతో మృతిచెందగా వారి కుటుం బాన్ని పరామర్శించి మనో ధైర్యం చెప్పి కోడూరు శివకుమార్‌గౌడ్ రూ.5వేలు ఆర్థికసహాయంఅందించారు. ఈ కార్యక్రమంలో మల్గా సిద్ధిరాములు, యాట రామచంద్రయ్య , పిట్టల ఇస్తారి, తెలు శ్రీనివాస్, తేలు కిష్టయ్య, కుందారపు దశరథ, నీరటి బైరయ్య, కొమ్ము ఐలయ్య పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చెట్ల తొలగింపు

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల వద్ద చెట్లను గురువారం శ్రీ సోమేశ్వర ఆటోయూనియన్ ఆధ్వర్యంలో తొలగించారు. పాలకుర్తి జనగామ రూట్ శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షులు బక్క నగేష్ మాట్లాడుతూ జనగామ రోడ్డులో గల తొర్రూరు శివారు, శాతాపురం శివారులో గల రామచంద్రాపురం వద్ద ఉన్న మూలమలుపులు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని తెలిపారు. మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆటో యూలనియన్ ఆధ్వర్యంలో చెట్లను తొలగించి మూలమలుపుల వద్ద రోడ్డు విశాలంగా ఉండే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలు నాయక్, కార్యదర్శి గోనే కిరణ్ లతోపాటు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవాలను సమిష్టిగా నిర్వహించండి : ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-జనగామ



జనగామపట్టణంలో నిర్వహించే దుర్గామాత ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా సమిష్టిగా నిర్వహించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.దుర్గామాత ఉత్సవాలకు రావాలని కోరుతూ ఉత్సవనిర్వహణ కమిటీ సభ్యులు శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా జనగామ పట్టణాన్ని అభివృద్ధిలోఉంచాలన్నారు. దుర్గామాత ఉత్సవాలు కూడా పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించాలన్నారు. తానెప్పుడూ ప్రజల వెంటఉంటానన్నారు.అమ్మవారి ఆశీస్సులతో జనగామ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఉత్సవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవ నిర్వహణకు తమ వంతు పూర్తి సహకారం అందజేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ఆహ్వాన కమిటీ సభ్యులు కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, బండ యాదగిరిరెడ్డి, విజయ్‌లు పాల్గొన్నారు.

డాక్టర్లు ఉన్నారు.. ధైర్యంగా ఉండండి : కలెక్టర్





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సర్కారు దవాఖానాల్లో వైద్యులు అందిస్తున్న సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని .. ఎలాంటి అనారోగ్య లక్షణాలు ఏర్పడిన దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని..మెరుగైన సేవలందించేందుకు డాక్టర్లు అందుబాటులో ఉన్నారని..ప్రజలు ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే బయటి రోగుల సంఖ్య రిజిస్టర్, వైద్యుల హాజరు పట్టిక పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాల వారీగా సౌకర్యాలు ఉన్నాయని గమనించారు. రక్త నమూనా పరీక్షలు సకాలంలో పూర్తి అవుతున్నాయాని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వైద్యులు అందిస్తున్న సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ఫ్యాన్లు ఇతర విద్యుత్తు సరఫరా అవసరతలు ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉపవైద్యాధికారి సుధీర్‌కుమార్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, వైద్యులు సౌఖ్య, డాక్టర్ సంధ్య, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ అజయ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని కడగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని బోడతండ నవ బంజారా యూత్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ దసరా సంబరాలు పురస్కరించుకొని నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని గుర్తించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు













నవతెలంగాణ-జనగామ

సద్దుల బతుకమ్మ సంబరాలను గురువారం జనగామలో ఘనంగా%ు% నిర్వహించారు. ఇంటింటా మహిళలు తీరక పువ్వులతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను అద్దారు. జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంటలో పట్టణ ప్రజలందరూ ఒక వద్దకు చేరి పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునలు ప్రారంభించారు. పెద్దఎత్తున పట్టణము నుండి మహిళలు తరలివచ్చి ఇక్కడ బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అత్యంత ఇష్టంగా నిర్వహించుకునే పూల పండుగ ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ఎక్కడలేని విధంగా తెలంగాణ ఈ పండుగకు అత్యంత ప్రాధాన్యత అన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : సద్దుల బతుకమ్మ వేడుకలు దేదీవ్యమానంగా గురువారం మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలను తెచ్చి, బతుకమ్మ అందంగా పేర్చారు. స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, రఘునాథపల్లి మండలాల్లో అన్ని గ్రామాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ పాటలతో ఆడి, పాడి గంగమ్మ గుడికి చేర్చడంతో పరిసమాప్తమైంది.

కొడకండ్ల : సద్దుల బతుకమ్మ సంబరాలు పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని చెరువుగట్టు వద్ద మహిళలు బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. చెరువు గట్టు వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వీధి దీపాలు ఏర్పాటు చేశారు. లైట్లో వెలుతురు మధ్యలో మహిళలు నత్యాలు చేస్తూ కోలాటం బతుకమ్మ పాటలు పాడుతూ సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మ సంబరాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై రాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు.

పాలకుర్తి : పాలకుర్తి పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చెరువులు, కుంటల మైదానాల వద్ద పూల పండగ సందడిగా మారింది. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని గురువారం అంగరంగ వైభవంగా బతుకమ్మలతో ఆటపాటలతో సంబరాలను జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మను వర్షం ఆటంకం కలిగించినప్పటికీ వర్షాన్ని సైతం మహిళలు లెక్కచేయకుండా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా తీరొక్క పూలను సేకరించి ఇండ్లలో బతుకమ్మలను తయారు చేసుకున్నారు. డిజె సౌండ్లు లేకపోవడంతో మహిళలు పాత సంస్కృతి సాంప్రదాయాలతో చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడారు. పాలకుర్తిలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా బతుకమ్మ పాటలు ఏర్పాటు చేసినప్పటికీ మహిళలు ట్రాక్టర్ పాటలను సైతం లెక్కచేయకుండా ఆటపాటలు నిర్వహించారు. డిజె సాంగ్స్ లేక నిరాశ చెందిన మహిళలు తర్వాత డీజే పాటలను సైతం లెక్కచేయకుండా పాత పద్ధతిలోనే పాటలు పాడుతూ ఉత్తేజపూరితమైన వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకల్లో నిమగ్నమైన మహిళలు సద్దుల బతుకమ్మ సందర్భంగా పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా మల్లొచ్చే ఏడాది మళ్లీ రావమ్మా అంటూ చెరువులలో, కుంటలలో నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు మోడం సాయి ప్రసన్నకుమార్, ఎం లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్ లు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

బచ్చన్నపేట : మండలంలోని 26 గ్రామాలతో పాటు మేజర్ గ్రామపంచాయతీ అయిన పట్టణ కేంద్రంలోని వివిధ వార్డులలో పెద్ద బతుకమ్మ సంబరాలు గురువారం మహిళలు జరుపుకున్నారు .గ్రామాలలో ఎక్కడ చూసినా రంగురంగుల బతుకమ్మలను ఏర్పాటు చేసుకొని తొమ్మిది రోజులపాటు సాగిన బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా ముగించారు. సవట కుంట వద్ద గ్రామపంచాయతీ ఉద్యోగులు సిబ్బందితో పాటు స్థానిక ఎస్సై ఎస్కే అమీద్ పర్యవేక్షణలో ఇలాంటి అవాచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పెద్ద బతుకమ్మ వేడుకలను ఘనంగా ముగించారు. మండల కేంద్రంలో హనుమాన్ గుడి ఎదురుగా, శివాలయం వద్ద, అలాగే ఫస్ట్ వార్డ్ శివ భక్త మార్కండేయ ఆలయం సమయంలో పెద్ద ఎత్తున బతుకమ్మలను ఏర్పాటు చేసి మహిళలు ఆటలు పాటలు పాడారు.ఈ సందర్భంగా బతుకమ్మ సంబరాలు ముగియడంతో శనివారం విజయదశమి వేడుకలకు మండల ప్రజలు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ఎస్కే అమిత మాట్లాడుతూ దసరా వేడుకలను ప్రజలందరూ ఘనంగా నిర్వహించుకోవాలని అలాగే ఆరోజు మద్యం సేవించి బయటకు రాకుండా ఉండడానికి అందరూ సహకరించాలని కోరారు. అలాగే మండల ప్రజలకు ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు తెలిపారు.









ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతిక బతుకమ్మ

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ పండుగలో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందని, మన పండుగ మన సంస్కతికి, ఆడపడు చుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా గురువారం వరంగల్ నగరం లోని జక్క లొద్ది, ఉర్సు రంగ లీల మైదానం, చిన్న వడ్డేపల్లి, జెమిని టాకీస్ ముందు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు మహి ళలతో కలిసి కలెక్టర్ పాల్గొని ఆడి పాడుతూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిక బతుకమ్మ అని అన్నారు. గౌరీ మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఈ పండుగను జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరు పుకోవాలని కలెక్టర్ సత్యశారద శుభాకాంక్షలు తెలిపారు.

అంతకుముందుమహిళలు ప్రశాంత వాతా వరణంలో బతుకమ్మ సంబరాలను జరుపుకొనుటకు జిల్లా యంత్రాంగం తరుపున చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ సద్దుల బతుకమ్మ సంబురాలలో మహిళలు గురువారం ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ ఉత్సవంలో మహిళలు పెద్ద ఎత్తున ఒకే చోట చేరి బతుకమ్మ ఆటపాటలతో పండుగ వైభవాన్ని చాటి చెప్పారు. తీరొక్క పూలతో ఆకట్టుకునేలా తయారుచేసిన బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. హనుమకొండ నగరంలోని పద్మాక్షి దేవాలయం ముందు వేలాదిమంది మహిళలు బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్నారు. ఆటపాటల అనంతరం బతుకమ్మలను పద్మాక్షమ్మ గుండంలో నిమజ్జనం చేశారు. పద్మాక్షమ్మ దేవాలయం వద్ద జరిగిన బతుకమ్మ ఉత్సవాలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

పాలిథిన్ బ్యాగులు కొనుగోలు చేయుటకు టెండర్ల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

పాలిథిన్ బ్యాగులు కొనుగోలు చేయుటకు హనుమకొండ జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ టెండర్ల ను ఆహ్వానిస్తున్నదని డిఆర్డిఏ పిడి నాగ పద్మజ ఓ ప్రకటనలో తెలిపారు. హనుమకొండ జిల్లాలోని గ్రామ పంచాయితీ నర్సరీలకు వివిధ సైజులు, గేజ్ లు కలిగిన పాలిథిన్ బ్యాగులు కొనుగోలు చేయుటకు అధీకత డీలర్ల ద్వారా సీల్డ్ టెండర్ కొటేషన్స్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సుమారు 8.26 లక్షల పాలిథీన్ బ్యాగులు సరఫరా చేయవలసి ఉంటుందని తెలిపారు. దరఖాస్తులు డిఆర్డిఏ కార్యాలయంలో ఈ నెల11నుంచి14 వరకు అందుబాటులో ఉంటాయి.

టెండర్ దరఖాస్తు ఖరీదు రూ.100లు ఉంటుందని, సీల్డ్ కొటేషన్స్ అక్టోబర్ 15న సాయంత్రం 3 గంటలలోపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయంలో అందించాలని కోరారు.



రుణాల పంపిణీ లక్ష్యం సాధించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరం లో గురువారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ మొదటి త్రైమాసిక సమావేశం, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు),రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్‌లి లతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. 2024-25,కు సంబంధించి ప్రాధాన్యత పంట రుణాలు, స్వయం సహాయక, ఎస్సీ, ఎస్టీ రుణాలు త్రైమాసికానికి 1000 కోట్లు కాగా, 1137, కోట్లు లక్ష్యాలు, సాధించారని, గడువు పూర్తయ్యేలోపు పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా రంగా ల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్ప కుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ధి పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు, పశుసంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదా రులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని, సంబంధిత అధికారు లకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దన్నారు. వీధి వ్యాపారు లకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్.బి.ఐ దేబోజి బర్మన్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఆర్ సత్యనారాయణ మూర్తి, జీఎండిఐసి సత్యనారాయణ, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మండలంలో జరిగిన జనరల్ బాడీలో వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి యాకన్న పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తాము అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి రాహుల్ గాంధీ మల్లికార్జున గార్గె ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నప్పటికీ ఉచిత బస్సు మినహా ఏ పథకాన్ని ఇప్పటి వరకు అమలు చేయనటువంటి పరిస్థితి ఉందని ఆరోపించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లను ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా కౌలు రైతులకు సంవత్సరానికి 15 వేల రూపాయలు, నిరుద్యోగ భృతి, మహిళలకు 2500, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, గృహలక్ష్మి పథకం కింద అనేక హామీలు ప్రభుత్వం ప్రకటించింది కానీ రైతు బంధును అరకొర అమలు చేసి ఇంకా లక్షలాది మంది రైతులకు రైతుబంధు అమలు చేయకుండా కాలయాపన చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే హామీలను అమలు చేయాలని కోరారు.



బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ కోరారు. మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన ఐకేపీ సీసీ ఎన్నమల్ల పుల్లయ్య తల్లి ఎన్నమల్ల వెంకటమ్మ మృతి చెందడంతో గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్నమల్ల రాకేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్,జిల్లా సీనియర్ నాయకులు ఎన్నమల్ల అంజయ్య, ఎన్నమల కేశయ్య,ఎన్నమల్ల సుధాకర్, జూనియర్ లెక్చరర్ డాక్టర్ పెరుమాండ్ల అశోక్,ఎన్నమల్ల శ్రీనివాస్,టీచర్ (బాబుసార్)ఎన్నమల్ల విజయ్, మండల నాయకులు ఎన్నమల్ల యాకూబ్, డివిజన్ యూత్ నాయకులు లక్ష్మి ప్రసన్న కుమార్, మనోజ్, గ్రామ యూత్ నాయకులు మనో,మనోహర్, ఎన్నమల్ల సత్యేమ్మ, ఎన్నమల్ల చంద్రకళ,ఎన్నమల్ల కళమ్మ పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా వెంకటేశ్వర్లు ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని మొట్ల తిమ్మాపురం గ్రామానికి చెందిన బిజ్జా వెంకటేశ్వర్లును ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల నాయకులు వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, తిరుమల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు భూక్య ప్రవీణ్ నాయక్, ముల్కూరు వీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్.టియుసీ మండల కార్యదర్శి బరిగెల ఉపేందర్, నాయకులు వెంకటపతి, పగడాల శ్రీను, బాబా, చెరుకుపల్లి నరసయ్య, గట్టు శ్రీనివాస్, ధారా రఘుపతి, ఊకోజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గార్ల:



ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసిడ్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా లింగాల ఉమేష్, ప్రధాన కార్యదర్శి గా దార్న వీరన్న,కోశాధికారిగా గట్టు నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.స్థానిక వర్తక సంఘం లో గురువారం నిర్వహించిన ఎరువుల వ్యాపారస్తుల సమావేశంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలు సాగు చేసుకోవాలని, బయో మందుల కు రైతులు దూరంగా ఉండి పంటలు కాపాడు కోవాలని కోరారు. ఈ సమావేశం లో పుల్ల ఖండం విద్యాసాగర్, మనోజ్ కుమార్, పునెం శ్రీనివాస్, సురేష్, తిరుపతి రావు, లింగాల భాస్కర్, మాలోత్ రమేష్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను వేగవంతం చేయాలి

మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికి మున్సిపాలిటీలో పది వేల మూడు వందల మంది ఎల్ఆర్ఎస్‌కు అప్లై చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికి 3,137 అప్లికేషన్స్ పరిశీలనలో ఉన్నాయని మిగతా ఎల్ ఆర్ ఎస్ కు అప్లై చేసుకున్న వాళ్లంతా మీరు అప్లై చేసిన డాక్యుమెంట్స్ తో సహా టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ సెల్ నెంబర్ 70327 96623,టిపిఎస్ అసిస్టెంట్ వెంకన్న సెల్ నెంబర్ 9985795906 లను ఆఫీస్ పనివేళలో సంప్రదించి ఎల్ఆర్ఎస్‌ను అప్రూవ్ చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ లేఔట్లను, ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నియమ నిబంధనలు జారీ చేసిందని ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారని తెలిపారు.అయితే 2020 ఆగస్టు 26వ తేదీ కంటే ముందు రిజిస్టర్ చేసుకున్న లేఔట్లకు మాత్రమే ఎల్ ఆర్ ఎస్ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఆటపాటలతో ఆడిపాడిన మహిళలు, యువతులు
ఆకట్టుకున్న సిపిఎం, ఐద్వా నాయకుల భారీ బతుకమ్మ

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ, పూలనే దేవతల రూపంలో కొలిచే అందమైన పండుగైన బతుకమ్మ వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా అంగరంగవైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు తీరొక్క పూలతో గౌరమ్మను ఘనంగా పూజించిన మహిళలు, ఆడపడుచులు, సకల జనులు, సబ్బండ వర్ణాలు సమైక్య స్ఫూర్తిని చాటే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గార్ల, మండలంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని చాటేలా వేడుకలను నిర్వహించారు. అనంతరం బతుకమ్మ లకు పూజలు నిర్వహించి అయా గ్రామాల స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. గార్ల పట్టణం లో స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద వందలాది మంది మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ స్థానిక పాకాల ఏటిలో నిమజ్జనం చేశారు. మహిళల కు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్ తో పాటు అయా పంచాయితీల కార్యదర్శులు అన్ని ఏర్పాట్లు చేయగా, ఎస్సై జీనత్ కుమార్ అధ్వర్యంలో పోలీసు బందోబస్తునూ ఏర్పాటు చేశారు.

ఆకట్టుకున్న సిపిఎం, ఐద్వా నాయకుల భారీ బతుకమ్మ

గురువారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్,ఐద్వా మండల నాయకురాలు కందునూరి సుజాత లు కొన్ని వందల పూలతో అలంకరించిన భారీ బతుకమ్మ ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ భారీ బతుకమ్మను పలువురు మహిళలు, పురుషులు, గ్రామ పెద్దలు ఆసక్తి గా తిలకించి సెల్ ఫోన్ లలో ఫోటో లు,సెల్ఫీ లు తీసుకుంటూ ఆసక్తి ని కనబరిచారు.

బయ్యారం : మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ముఖ్య కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి పాటలతో ఆడిపాడారు. ఈ సందర్భంగా కోలాట



నత్యాలు ఆకట్టుకున్నాయి. మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ లో దుర్గా దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అసంఘిక కార్యకలాపాలు తలెత్తకుండా ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

తొర్రూరు : ఆశ్వయుజ మాసంలో ఎనిమిదో రోజైన దుర్గాష్టమి నాడు బతుకమ్మను 'సద్దుల బతుకమ్మ'గా జరుపుకొంటారు. దీన్ని 'పెద్ద బతుకమ్మ' అని కూడా పిలుస్తారు. ఈ రోజున తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మ.. ఇలా రెండు బతుకమ్మలను పేర్చి.. హెూరెత్తే ఉయ్యాల పాటలతో మహిళలంతా ఎంతో వైభవంగా బతుకమ్మ ఆట ఆడుకుంటారు. ఈ రోజున పెరుగన్నం, చిత్రాన్నం, పులిహోర, కొబ్బరిపొడి, నువ్వులపొడి.. ఇలా ఐదు రకాల సద్దులను అమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆట పూర్తయిన అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. మహిళలు పాటలు కోలాటాలతో సందడి చేశారు.

భారీగా ఏర్పాట్లు...

తొర్రూరు పెద్ద చెరువు వద్ద ప్రతి సంవత్సరం మహిళలు అత్యంత వైభవంగా



భారీ సంఖ్యలో చేరి బతుకమ్మ పండుగను నిర్వహిస్తారు. ఈ పండుగకు స్థానిక మున్సిపల్ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. బతుకమ్మనునిమజ్జనం చేయడానికి గజ ఈతగాండ్లను, మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తొర్రూర్ రూరల్ : ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం గ్రామాలలో మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ప్రతి గ్రామంలో బతుకమ్మ ఘాటుల వద్ద డీజే పాటలతో కోలాటాలతో మహిళలు అలరించారు మండలంలోని గుర్తూరు, సోమరం, ఖానాపురం, అమ్మాపురం, అరిపిరాల, మాటేడు, పోలేపల్లి, వెంకటాపురం, తదితర గ్రామాలలో స్థానిక అధికారులు నాయకులు బతుకమ్మ ఏర్పాట్లు ఘనంగా చేశారు బతుకమ్మ గాట్ల వద్ద ఎల్ఈడి లైట్ల వెలుతురుతో పాటు డీజే ఏర్పాట్లు చేశారు.

మరిపెడ : మరిపెడలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రనాయక్ పాల్గొన్నారు. మహిళలతో కలిసి నృత్యాలు చేసి బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగిన (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) 25 మందికి రూపాయలు-67, 81,379, లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 02, మందికి రూపాయలు -5,73, 165, లక్షలు, మొత్తం 73,లక్షల 54వేల 544/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (27) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పిఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారాజిల్లాలోనియువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి



అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఏ.సత్యనారాయణ, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎస్టీ, ఎస్సిసంక్షేమశాఖల అధికారులు, ఆర్డీవో సాయి చరణ్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు ఆర్థిక సాయం

కిషన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్.

నవతెలంగాణ - కురవి

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను కురవి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్వాహకులకు కిషన్ పరివార్ సీఈఓ. డాక్టర్ వివేక్ ఒక లక్ష రూపాయల చెక్కుని గ్రామ మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్ కుమార్ కు బహుకరించారు. గురువారం కురవి మండల కేంద్రం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో ప్రతిష్ఠించిన దుర్గామాతను దర్శించుకుని మూడు రోజులపాటు నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను సందర్శించి క్రికెట్ ఆడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భక్తితో పాటు క్రీడలను నిర్వహించడం భావితరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు ఎంతో కాలం నుండి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు మా సహకారం మీరు చేయుప్రతి కార్యక్రమాలకు మా సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ పరివార్ కురవి మండల టీం కన్వీనర్ భీమా నాయక్, సీరోల్ మండల కన్వీనర్ బానోత్ విష్ణు, మరిపెడ మండల కన్వీనర్ వెడెల్లి



ఎంకన్న టీయూడబ్ల్యూజే (ఐజె యు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, గూగులోతు శివ వర్మ నాయక్ మంగీలాల్ నాయక్, బానోత్ దేవ నాయక్, కిరణ్, మాజీ వార్డు సభ్యులు ఆమెడ మల్లికార్జున్ దుద్దెల వినోద్ మేడి ప్రశాంత్, వేమిశెట్టి శరత్, వేంశెట్టి శీను, చిలుముల సంతోష్, సముద్రాల సంపత్, కానుగంటి వినయ్, పిడమర్తి ప్రశాంత్,తరులు పాల్గొన్నారు.

నూకల నరేష్‌రెడ్డి మరణం తీరని లోటు

కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నేతలు, జర్నలిస్టులు

నవతెలంగాణ -మరిపెడ

దివంగత నేత, సీనియర్ రాజకీయ నాయకులు నూకల నరేష్ రెడ్డి మరణం రాజకీయ రంగానికి తీరని లోటు అని పలువురు నేతలు, జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. గురువారం పురుషోత్తమయగూడెం గ్రామంలో నరేష్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్, కాంగ్రెస్ నాయకులు నరేష్ రెడ్డి అభిమానులు కాలం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్, మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష , లు మాట్లాడుతూ నూకల నరేష్ రెడ్డి భౌతికంగా మా నుండి దూరమైన మీ జ్ఞాపకాలు పదిలంగా వుంటాయని తెలిపారు.వారితో పాటు సీనియర్ పాత్రికేయులు జిన్నా లచ్చయ్య, పసునూటి వేణుగోపాల్ , పోతుల గోవర్ధన్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు యల్ల మురళీధర్ రెడ్డి, భూపాల్ నాయక్ టీమ్ సీరోల్ మండల ఇంఛార్జి విష్ణు నాయక్, మరిపెడ



మండల ఇంచార్జ్ ఎడెల్లివెంకన్న, వెంకటేశ్వర్లు, కురవి మండల ఇంఛార్జి శివవర్మ నాయక్, నరసింహుల పేట ఇన్చార్జ్ గణేష్ , డోర్నకల్ ఇంచార్జ్ రామ్మూర్తి దంతాలపల్లి ఇంచార్జ్ రవి, హరి బాబూ తదితరులు ఉన్నారు.

దసరా ఉత్సవాల్లో సాంస్కతిక పోటీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో ఈనెల 12 వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు హనుమంతుని గడ్డలో నిర్వహించే దసరా ఉత్సవాల్లో భాగంగా సాంస్కతిక పోటీలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ నోముల రవీందర్ లు తెలిపారు. గ్రూప్ డాన్స్, సోలో డాన్సు, జానపద, కూచిపూడి డాన్స్ లు, దసరా ప్రత్యేకతను చాటే దుర్గామాత వేషధారణలు, దాండియా, నత్యాలు కోలాట నత్యాలు తదితర అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. ప్రథమ బహుమతి - 2016/-, ద్వితీయ బహుమతి - 1516/-, తతీయ బహుమతి 1016 లు అందిస్తామన్నారు. వివరాలకు ప్రోగ్రాం కన్వీనర్ దాసరి ప్రసాద్, సెల్ 8341201119 కు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు.



బతుకమ్మ తల్లి విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని గుంటి చెరువు సమీపంలో ఆనందపు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ సతీమణి ఉమా నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు సాంప్రదాయమైన బతుకమ్మ పండుగ సందర్భంగా (బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి ఆనందపు ఆనందపు బ్రదర్స్ ను ఉమా నాయక్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్, టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, నవనందుల శ్రీను, బైరు అశోక్ గౌడ్, చిన్నాలకట్టయ్య వల్లంల మురళి, బండి వెంకన్న పాల్గొన్నారు.

రావణవధ ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-తొర్రూరు

దసరా ఉత్సవాల్లో భాగంగా ఓట్స్ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు స్మారక చిల్డ్రన్స్ పార్కులో నిర్వహించే రవణ వద ఏర్పాట్లను గురువారం నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్




పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సహకారంతో రావణ వద కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్కూటి గజానంద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఓ దాత దాతృత్వం..

కొంపల్లి శ్రీనివాసరెడ్డి సహకారంతో..
-700 మంది మహిళలకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం తాళ్లఊకల్ గ్రామానికి చెందిన ఓ దాత తన దాతృ త్వాన్ని చాటుకున్నాడు. బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని అదేగ్రామానికి చెందిన పెద్దలు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి గ్రామంలోని సుమారు 700మంది మహిళలకు రూ.3.50 లక్షలు తన సొంత ఖర్చులు వెచ్చించి చీరలు అందజేశాడు. పార్టీలకు అతీతంగా గ్రామంలోని ప్రతి ఇంటి అడపడుచులకు చీరను అందజేశారు. ఈ చీరలను గ్రామానికి చెందిన పెద్దలు చిత్తలూరి ఎర్రమల్లయ్య చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తప్పెట్ల శ్రీను, కలంచర్ల తిరుపతయ్య, కొండపల్లి పుల్లయ్య. కొంపెల్లి వెంకట్రెడ్డి, శ్రీకాంత్, వెంకటేష్, లింగయ్య పాల్గొన్నారు.

100 కొట్టు పొట్టేలు పట్టు

దసరా ఆఫర్ గా గ్రామాలలో వెలిసిన స్కీములు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

100 కొట్టు పొట్టేలు పట్టు అనే స్కీం విస్తతంగా వ్యాప్తి చెంది సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది వివరాల్లోకి వెళ్తే మండలంలోని వెళికట్టే గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా నూతన స్కీముల ప్రారంభించారు ఈ స్కీములు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అత్యధికంగా స్కీమ్లో 100 ఇచ్చి చేరుతున్నారు. ఈ స్కీమ్లో 100 రూపాయలు కట్టి చేరితే మొదటి బహుమతిగా గొర్రెపోతు పొట్టేలు, రెండవ బహుమతిగా మేకపోతు, మూడవ బహుమతి నుండి వివిధ రకాల ఆరు రకాల మద్యం ఫుల్ బాటిల్ ల స్కీం లో పెట్టారు 7, 8 వ బహుమతి నాటుకోడి పుంజు, నాటుకోడి పెట్ట స్కీమ్‌లో పెట్టడంతో రూ.100 తమ అదష్టాన్ని పరీక్షించుకుందామని ప్రతి ఒక్కరూ వస్కీమ్లో చేరడంతో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఇక్కడ చూసిన ఇదే చర్చ కొనసాగుతోంది.

ఇందిరా మహిళాశక్తి ఏర్పాటు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

రాష్ట్ర మునిసిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్

సీడీఎంఏతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

నవతెలంగాణ-వరంగల్

ఇందిరా మహిళ శక్తి ఏర్పాటు లక్ష్యాన్ని పూర్తి చేయాలి రాష్ట్ర మునిసిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి డీఎంఏ (డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్) వీపీ గౌతమ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి ఇందిరా మహిళశక్తి పథకంలో భాగంగా క్యాంటీన్ల ఏర్పాటుపై రాష్ట్ర వ్యాప్త మునిసిపల్ కమిషనర్‌లు అధికారులతో దశ్య మాద్యమం ద్వారా సమీక్ష నిర్వహించారు. కమీషనర్ క్యాంప్ కార్యాలయం నుండి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ బల్దియా పరిధిలో గల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ల పురోగతి పై వివరణ ఇస్తూ నగర పరిధిలో 215 స్వయం సహాయక గ్రూపు యూనిట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు 42 యూనిట్లను ఏర్పాటు చేశామని, వ్యక్తిగత యూనిట్లు 1318 లక్ష్యం కాగా 409 గ్రూపులు ఏర్పాటు చేశామని, నవంబర్ చివరి వరకు పూర్తి చేయనున్నట్లు కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టిపిఆర్ ఓ కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పాల్గొన్నారు.

గంగను చేరిన గౌరమ్మ


సర్వంపేటలో..


చెన్నారావుపేటలో..


నెక్కొండలో..


సంగెంలో..


నల్లబెల్లిలో..

భక్తి ప్రపత్తుల నడుమ సద్దుల బతుకమ్మ
పూల సింగిడులైన పల్లెలు

నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దంలా నిలిచే సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలు గురువారం మండలవ్యాప్తంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో సకల వర్గాల ప్రజలు సద్దుల బతుకమ్మ పర్వదినం నేపథ్యంలో వేకువజామున నిద్ర లేచి ఇల్లు వాకిళ్ల శుభ్రం చేసుకుని రంగవల్లులతో తీర్చిదిద్దారు. సాంప్రదాయ వస్త్రధారణలో తెలంగాణ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంకాలం మంగళ వాయిద్యాలు డప్పు చప్పులు బ్యాండ్ మేళాలు డీజే సౌండ్‌లతో గ్రామాల ప్రధాన రహదారిగుండా ర్యాలీగా జలాశయాలకు చేరుకున్నారు. బతుకమ్మ మైదానంలో బతుకమ్మలను చేర్చి మహిళలంతా బతుకమ్మ పాటలు పాడుతూ సామూహిక నత్యాలు చేశారు. ఒకే సి పువ్వేసి చందమామ... ఒక్క జాము ఆయే చందమామ...శివ పూజ వేళాయ చందమామ... శివుడు రాకపోయే చందమామ అంటూ ఆడి పాడారు. తెలంగాణ బానిని వినిపిస్తూ జానపద గేయాలకు నత్యాలు చేశారు. అనంతరం పోయిరా గౌరమ్మ పోయిరావమ్మా... మల్లొచ్చే ఏటికి మళ్లీ రావమ్మా అంటూ నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. సద్దుల బతుకమ్మ పర్వదినం నేపథ్యంలో మండలంలోని గ్రామాలన్నీ పూల సింగుడులను తలపించగా ఆడబిడ్డల రాకతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ సారధ్యంలో పోలీసులు గస్తీలు నిర్వహించారు.

పర్వతగిరి : పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెలుగింటి ఆడపడుచులకు, మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో, డిజే పాటలతో కోలాటాలు, నత్యాలు చేస్తూ పండుగ వేడుకలు సందడిగా సంబరాలతో జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో బతుకమ్మ కేంద్రాల వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది, నిర్వాహకులు పకడ్బందీగా ఏర్పాట్లను చేశారు. మండల కేంద్రంలో జరుగు తున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాలు గురువారం ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యం లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో


ఏటూరునాగారంలో..

ఎంపీఓ పాక శ్రీనివాసులు గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్ పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండలో మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు ఘనంగా నిర్వహించు కున్నారు. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను చక్కగా పేర్చి కొలిచి మొక్కారు. బతుకమ్మలను ఊర చెరువుల వద్దకు తీసుకెళ్లి ఆడి పాడి ఆటపాటలతో సందడి చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందం లైటింగ్స్, డీజే సౌండ్స్, సౌకర్యాన్ని కల్పించారు. గ్రామపంచాయతీ సిబ్బంది చెరువులో బతుకమ్మలను నీళ్లలో వదిలారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. వర్షం ఒకసారిగా కురవడంతో మహిళలు నిరుత్సాహం చెందగా మళ్లీ వర్షం ఆగిపోవడంతో ఉత్సాహంగా ఆటపాటలతో సందడి చేశారు. నెక్కొండ తో పాటు ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు సందడిని తెచ్చిపెట్టాయి.

చెన్నారావుపేట : సద్దుల బతుకమ్మ వేడుకలను మండలంలోని ఆయా గ్రామాలలోని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మలను ఇళ్లలో నుండి తీసుకువెళ్లే సమయంలోనే వర్షం పడడంతో మహిళలు నిరాశకు గురయ్యారు. అయినా వర్షంలో తడుస్తూ వెళ్లి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం గ్రామాల్లోని మహిళలు, యువతులు రంగురంగుల పూలను సేకరించి నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేకంగా అలంకరించిన బతుకమ్మలు చేత బూని సమీపంలోని చెరువులు, కాల్వ గట్ల వద్దకు వెళ్లి అంతా ఒకే చోట చేరి బతుకమ్మ ఆటపాటలను ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. దీంతో గ్రామాల్లో బతుకమ్మ సందడి వాతావరణం కనిపించింది. గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ఫణి కుమార్, నల్ల శ్రీవాణి, అంబటి శ్రీధర్ రాజు, మంగీలాల్, మంజీలాల్, రాధిక, పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జన ప్రాంతాల వద్ద సిరీస్ లైట్లు, డిజిటల్ లైట్లు, డెకరేషన్, డిజె సౌండ్‌లు, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు, పాల్గొన్నారు.

నర్సంపేట : బతుకమ్మ పండుగ ఆటాపాటలతో మహిళలు అలరింపజేశారు. తెలంగాణ సాంప్రదాయక పండుగైనా బతుకమ్మను ఊరూ వాడాల్లో సహజ సిద్ధమైన పూలతో అలంకరించుకొని మహిళలు వేడుకల ప్రదేశాలకు చేరుకున్నారు. పట్టణంలోని అంగడి మైదానంలో వేలాది మంది మహిళలు చేరుకొని జానపద పాటలతో బతుకమ్మలను కొలిచి నృత్య ప్రదర్శన చేశారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో అంగడి మైదానం, వల్లబ్ నగర్, సర్వాపురం, ద్వారకపేటలో మైదానాలలో రంగు రంగుల దీపాలతో ఏర్పాట్లు చేశారు. మహిళలలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకల్లో పాలుపంచుకొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, కమిషనర్ జోనా, పోలీసు అధికారులు వేడుకలను పర్యవేక్షించారు. పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది సహకారంతో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఏటూరునాగారం (ఐటీడీఏ) : మండల కేంద్రంలో గురువారం మహిళలు సద్దుల బతుకమ్మను సంతోషంగా ఆడి పాడి ఘనంగా నిర్వహించుకున్నారు ఎంగిలిపూ లతో మొదలైన బతుకమ్మ ఎనిమిది రోజులపాటు కొనసాగి చివరి 9వ రోజున సద్దుల బతుకమ్మగా జరుపుకున్నారు. అందుబాటులో ఉన్న అన్ని పూలను మహిళలు సేకరించి బతుకమ్మను పేర్చి అందులో పసుపు గౌరమ్మను ఉంచి పూజించారు. ఏటూరు నాగారం లోని రామాలయం, బస్టాండ్, బొడ్రాయి, ఆయా ప్రాంతాల్లో మహిళలు ఆడడానికి ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని రకాలైన ఏర్పాట్లు చేశారు. దాంతో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం మహిళలు పసుపు గౌరమ్మను వారి వారి మంగళసూత్రాలకు రాసుకుంటూ బతుకమ్మ పాటలను పాడారు. అమ్మవారికి నైవేద్యంగా పెట్టిన పదార్థాలను నిమజ్జన సమయంలో ఒకరినొకరు పంచుకొని నైవేద్యాలను స్వీకరించారు. బతుకమ్మ ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేసింది.

పద్మాక్షి గుండాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల పై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఇందులో భాగంగా పద్మాక్షి గుండాన్ని సందర్శించి భద్రత ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యం బతుకమ్మ నిమజ్జనం చేసే సమయం మహిళలను అప్రమత్తం చేయడంతో పాటు పోలీస్ సిబ్బందిని నిమజ్జన ప్రదేశంలో విధులు నిర్వహించే విధంగా అధికారులు తగు చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, హనుమకొండ ఇన్‌స్పెక్టర్లు సతీష్,సీతారెడ్డి, సుజాత వున్నారు.

'రావాణవధ'కు రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు



విజయదశమి పర్వ దినాన్ని పురస్కరించుకొని ములుగులో నిర్వహించనున్న రావణాసుర వధ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం కలిసి ఆహ్వానించారు. కలెక్టర్‌తో పాటు ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎస్పి రవీందర్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తాసిల్దార్ విజయ భాస్కర్‌లకు సైతం ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్, చల్లూరి మహేందర్, గందె రాజు, గుగ్గిళ్ల సుజన్ కుమార్, అనుముల సురేష్, ఎల్కతుర్తి శ్రీహరి, మాదరి జనార్ధన్ పాల్గొన్నారు.

దసరాను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

దసరా వేడుకలను సంబ రంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు తావు లేకుండా వేడుకలు జరగాలని నెక్కొండ సీఐ చంద్ర మోహన్ కోరారు. ఈ సందర్భంగా విలేకరులతో సిఐ, ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ దసరా రోజు మద్యం సేవించి గొడవలు దిగితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. నెక్కొండ మండల ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ , దసరా శుభాకాంక్షలు చెప్పారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శుక్రవారం | అక్టోబర్ 11, 2024 | www.navatelangana.com

సద్దుల బతుకమ్మ
సంబురాల దృశ్యమాలిక































8

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

శుక్రవారం | అక్టోబర్ 11, 2024 | www.navatelangana.com

అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా జేఏసీ, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళా నాయకులు తాడిశెట్టి సుప్రజా, మధురకవి విజయశ్రీ, ఎతిపతి శ్రీలత, పర్శ నాగలక్ష్మి, పవిత్ర,జనానమ్మ భారీ బతుకమ్మను తయారు చేయడం జరిగింది. బతుకమ్మను మర్కజీస్కూల్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రదర్శనకు పెట్టడం జరిగింది, బతుకమ్మలకు సమగ్ర కుల గణనను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలని లేదా ఓబీసీ ఎస్సీ, ఎస్టీలకు ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ స్టికర్‌లతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, యతిపతి నితిన్, రాకేష్, అనిశెట్టి సాయితేజ, కొండి కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామాలలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. శాయంపేటలోని తాళ్ల కుంట చెరువు శిఖంలో ఏర్పాటు చేసిన మైదానంలో మహిళలు కోలాటాలతో ఆటలు ఆడి బతుకమ్మ పాటలు పాడారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ డిజె సౌండ్స్, హైమస్ లైట్లు ఏర్పాటు చేశారు. శాయంపేట సర్కిల్ సీఐ పి.రంజిత్‌రావు, ఎస్సై ప్రమోద్ కుమార్ పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. మహిళలు చెరువులోకి దిగకుండా మల్టీ పర్పస్ సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

దామెర : ప్రకతిని ఆరాధిస్తూ పూలను పూజిస్తూ మన తెలంగాణ సంస్కతిని ప్రతినిమించే బతుకమ్మ పండుగను తొమ్మిదవ రోజున ఆడపడుచు లు ఆడే బతుకమ్మనే సద్దుల బతుకమ్మ ఈ బతుకమ్మ పండుగను పల్లె ప్రజలు ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. పిల్లాపాపలతో పెద్దలు కొత్త బట్టలు ధరించి పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోట పెట్టి ఆటపాటలతో ఆరాధిస్తారు. మండలంలోని దామెర, ఊరుగొండ, పసరుగొండ, ఓబులాపూర్ ,దామెర ,వెంకటాపూర్, సింగరాజుపల్లి, దుర్గంపేట, సీతారాంపురం మొదలైన అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్థలంలో భక్తిశ్రద్ధలతో మహిళలు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరుతోపాటు వివిద గ్రామాలలో బతుకమ్మ ఘాట్‌ల వద్ద, పాఠశాలల ఆవరణలోని మైదానంలలో గ్రామకార్యదర్శులు, సిబ్బంది ఏర్పాట్ల మధ్య సద్దులబతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు ఉత్సాహంగా జరుపుకున్నారు. వేలేరు ఎస్సై ఏ.సురేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది భద్రత కల్పించారు. సద్దుల బతుకమ్మ పండుగలో గ్రామాల మహిళలు, ఆడపడుచులు పాల్గొనగా వారి ఆటపాటలు చూసి యువకులు, పెద్దలు, పిల్లలుచూసి ఆనందిస్తూ పండుగలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

హసన్‌పర్తి: తంగేడు, గునుగు,గుమ్మడి, గోరింటా, బంతి, చామంతి, తామర ,ఇలా తీరొక్క పూలతో ఇంటింటా బతుకమ్మను పేర్చి ఎంగిలి పూలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మ పండుగను హసన్ పర్తి మండల వ్యాప్తంగా మహిళా మనులందరూ ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఊరు వాడంతా పూల పండుగ పరిమళాలు వెదజల్లుతున్నాయి. ప్రతి ఊరి చెరువు పూల తోట అవుతున్నది. మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనా బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో గౌరమ్మలను పేర్చారు .రంగురంగుల బతుకమ్మలు చూపరులను ఆకట్టుకున్నాయి. బతుకమ్మ ..బతుకమ్మ.. ఉయ్యాలో.. బంగారు.. బతుకమ్మ ..ఉయ్యాలో.. అనే పాటలతో వీనులకు విందుగా ఆడి పాడారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా మండల వ్యాప్తంగా బతుకమ్మ విగ్రహాల వద్ద అందరూ చిందేశారు. దీంతో ఊరూరా పూలవనాన్ని తలపించాయి. మండలంలోని తాళ్లపాడు వద్ద బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. అనంతరం శోభాయాత్రగా గౌరమ్మలను సమీప చెరువులు కుంటలకు తరలించి గంగమ్మ ఒడికి చేర్చారు. ఇంటి నుంచి తెచ్చుకున్న సద్దులను ఒకరినొకరు పంచుకుంటూ వాయినాలు ఇచ్చుకుంటూ సద్దుల బతుకమ్మ వేడుకలను ముగించుకున్నారు.

అధికారుల పర్యవేక్షణలో వేడుకలు

హసన్‌పర్తి మండల వ్యాప్తంగా జరిగిన బతుకమ్మ వేడుకల్లో పోలీసులు ,విద్యుత్ అధికారులు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. బతుకమ్మ ఆడి పాడే స్థలలలో ఎలాంటి విద్యుత్ ఘాతాలు జరగకుండా నిరోధించారు. అనంతరం చెరువులు కుంటల వద్ద బతుకమ్మ నిమజ్జనం లోతైన ప్రదేశాల్లో కాకుండా సురక్షితమంతమైన లోతులో నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని ప్రజలకు హసన్ పర్తి తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, సీఐ చేరాలు సూచించారు.

నడికూడ : మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు సద్దుల బతుకమ్మ ఆట స్థలాన్ని అలాగే బతుకమ్మలు వేసే స్థలాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే ఆడపడుచులు ఆడుకోవడానికి అన్ని వసతులు ఏర్పాటు చేశారు. తెలంగాణ సాంస్కతి సాంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి అతిపెద్ద పండుగ సద్దుల బతుకమ్మ ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు ఇంద్రధనస్సులోని వర్ణాలు కలిగిన తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మని పూజిస్తారు. తెలంగాణ సంస్కతికి బతుకమ్మ పండుగ నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. మన తెలంగాణ సంప్రదాయన్ని విదేశాల్లోనూ పాటిస్తున్నారు. మన ఆడపడుచులు బతుకమ్మ పండగను అంగరంగా వైభవంగా జరుపుకుంటున్నారు. ఆడపడుచులు అంతా కలిసి బతుకమ్మలను ఒక్క దగ్గరికి చేర్చి బతుకమ్మ పాటలతో మండలంలోని గ్రామాలన్నీ మారుమోగాయి. గురువారం సద్దుల బతుకమ్మ పండగను చిన్న పెద్ద తేడా లేకుండా ఆట పాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వారు తెచ్చుకున్న సద్దుల పిండిని ఒకరికొకరు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ నాయకులు, జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే పరకాల పోలీసులు, దామెర పోలీసులు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. నిర్వహించారు.

ఆత్మకూరు : మండల పరిధిలోని ఆయాగ్రామాల ప్రజలు గురువారం ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా తీరొక్క పూలతో తెలంగాణ ఆడపడుచులు ఆనందోత్సాలతో జరుపుకున్న బతుకమ్మను చివరి రోజైన సద్దుల బతుకమ్మ సాగరంలో కి పంపి మమ్ములను రక్షించుము తల్లి అని గౌరమ్మకు వేడుకోలు చేసుకున్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో మండల ఆడపడుచులు ఒకరిని మించి ఒకరు పెద్ద పెద్ద బతుకమ్మలు తయారుచేసి ఆనందోత్సాహాల మధ్య డ్యాన్సులతో కోలాటాలతో చక్కని తెలంగాణ బతుకమ్మ పాటలతో గౌరమ్మ తల్లి కొలుచుకుంటూ ఆయనాలు ఇచ్చి పుచ్చుకుంటూ తెలంగాణ సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా ఆడుకుంటూ సంబరాలు చేసుకున్నారు. చిన్న పిల్లలు పెద్దలు కొత్త దుస్తులు ధరించి సంబరాలలో పాల్గొన్నారు. పిల్లలు టపాకాయలు కాల్చుకుంటూ ఆనంద ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. ఈ విధంగా బతుకమ్మను చెరువులలో వేసి తమ వెంట తీసుకొచ్చుకున్నటువంటి తీపి పిండి పదార్థాలను ఒకరికినొకరు ఇచ్చుకుంటూ ఆనందం పంచుకున్నారు.

పరకాల : బై... బై.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఎంతో ఉత్సాహంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు అత్యంత ప్రీతికరమైన పండుగ సద్దుల బతుకమ్మను గురువారం పట్టణంలోని పశువుల సంత మైదానంలో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను ఏర్పాటు చేయగా పట్టణ ఆడపడుచులంతా చేరుకొని తీరొక్క పూలతో బతుకమ్మలతో గౌరమ్మను తీసుకువస్తూ ఆటపాటలతో పట్టణమంతా మారుమోగేలా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ కనువిందు చేసేలా వేడుకలను జరిపారు .ఈ సందర్భంగా బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణం దివ్య కాంతులు వెదజల్లేలా విద్యుత్ సౌకర్యం ,సాంస్కతిక కార్యక్రమాలకు డిజె సౌండ్ సిస్టంతో ఏర్పాటు చేయగా పిల్లాపాప అంటూ ప్రతి ఒక్కరు బతుకమ్మ పాటలతో కోలాట ఆటపాటలతో బతుకమ్మను సాగనంపుతు పక్కనే ఉన్న దామర చెరువులో మున్సిపల్ సిబ్బందిచే బై ...బై... బతుకమ్మ అంటూ గంగమ్మ చెంతకు గౌరమ్మను చేర్చారు. బతుకమ్మ ఆటలతో ఆడపడుచులు అలైబలైతో స్వీట్లను పంచుకున్నారు .బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ,ఏసీపీ కిషోర్ కుమార్ ,కౌన్సిలర్లు ,పూర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం గ్రామంలో....

మండలంలోని నాగారం గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని స్థానిక మాజీ సర్పంచి కట్టుకూరి స్రవంతి- దేవేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఏర్పాటు చేయగా గ్రామ ఆడపడుచులంతా ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని అలరించారు. అదేవిధంగా మండలంలోని కామరెడ్డి పల్లె ,పోచారం, అలియాబాద్, వెలంపల్లి, పైడిపల్లి, మలక్పేట , లక్ష్మి పురం ,వెంకటపురం, అలియాబాద్ గ్రామాలలో సైతం ఆడపడుచులు ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

ఐనవోలు : బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కతికి వారసత్వానికి ఒక ప్రతీక. బతుకమ్మ పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మ ను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ ప్రత్యేకత ఏమిటి అంటే సరిగ్గా తెలంగాణ భౌగోళిక ప్రాంతంలోనే ఈ బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. బతుకమ్మ చరిత్ర తెలంగాణ ప్రజల చరిత్ర. బతుకమ్మ పండుగకు దాదాపు 2000 సంవత్సరాల చరిత్ర ఉందని చరిత్రకారుల అభిప్రాయం. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కతికి తెలంగాణ వారసత్వానికి తెలంగాణ అస్తిత్వానికి కూడా ఒక ప్రతీక. రంగురంగుల పూల రూపంలోని ప్రకతి పట్ల ఆరాధనను, స్త్రీ శక్తిని కొలిచే పండుగగా బతుకమ్మ పండుగ. తెలంగాణ సంస్కతిలో విశిష్ట స్థానం ఉంది. భూమాతతో జల సంపదతో మానవ అనుసంధానాన్ని గుర్తు చేసుకుంటూ ఒక సంబరంగా జరుపుకోవడమే బతుకమ్మ ప్రత్యేకత.

ఓవైపు వర్షం మరోవైపు సద్దుల బతుకమ్మ

రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆడుకునేందుకు సిద్ధమయ్యారు. ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురుస్తుండడంతో మహిళలు ఇళ్లకే పరిమితమయ్యారు. కొంత సమయం తర్వాత వర్షం తగ్గుముఖం పట్టాకే మహిళలు బతుకమ్మ చేతపట్టి సంబరాలు జరుపుకున్నారు.